
నేటి దినపత్రిక సూర్య
www.suryaa.com
19వ వసంతంలోకి ...
ఎన్టీఆర్ కృష్ణా









## మొంథా తుపాను
# కలెక్టరేట్‌లో కంట్రోల్ రూమ్

- 91549 70454 నంబర్‌తో ఏర్పాటు చేశాం
- 24X7 అందుబాటులో సమన్వయ శాఖల సిబ్బంది
- పట్టణ, గ్రామస్థాయిలో ప్రత్యేక బృందాల ఏర్పాటు
- పునరావాస కేంద్రాలను క్రియాశీలం చేయాలి
- ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ



**ఎన్టీఆర్ జిల్లా, అక్టోబర్ 25, మేజర్ న్యూస్ :** మొంథా తుపాను హెచ్చరికల నేపథ్యంలో జిల్లా అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని, కలెక్టరేట్‌లో 91549 70454 నంబరుతో కమాండ్ కంట్రోల్ రూమ్ (సీసీసీ)తో పాటు క్షేత్రస్థాయిలో ప్రత్యేక బృందాలను క్రియాశీలం చేసినట్లు జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ తెలిపారు. కలెక్టర్ లక్ష్మీశ.. శనివారం ఆర్డీవోలు, మునిసిపల్ కమిషనర్లు, తహసీల్దార్లు, నియోజకవర్గాల ప్రత్యేక అధికారులతో మొంథా తుపానుపై టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించి తీసుకోవాల్సిన జాగ్రత్తలపై దిశానిర్దేశం చేశారు. కలెక్టరేట్‌తో పాటు డివిజన్ల వారీగా కూడా కంట్రోల్ రూమ్‌లు సేవలందించాలని సూచించారు. రెవెన్యూ, పోలీస్, ఇరిగేషన్, వైద్య ఆరోగ్యం, అగ్నిమాపక, పౌర సరఫరాలు, మునిసిపల్, పంచాయతీరాజ్ తదితర శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. అధికారులు, సిబ్బంది క్షేత్రస్థాయిలోనే అందుబాటులో ఉండాలని మిగతా 2లో

## ఎలాంటి ప్రాణ నష్టం జరగకూడదు

- సమర్థవంతంగా ఎదుర్కునేందుకు సంసిద్ధం కావాలి
- కృష్ణాజిల్లా కలెక్టర్ డీకే బాలాజీ



**కృష్ణాజిల్లా స్టాఫ్ రిపోర్టర్ మేజర్ న్యూస్ :** జిల్లాలో ఈ నెల 27వ తేదీన మొంథా తుఫాన్ కారణంగా ఎలాంటి ప్రాణ నష్టం జరగకుండా ముందస్తు జాగ్రత్తలు చేపట్టి సమర్థవంతంగా ఎదుర్కునేందుకు సంసిద్ధం కావాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ జిల్లా అధికారులను ఆదేశించారు. శనివారం మధ్యాహ్నం జిల్లా కలెక్టర్ నగరంలోని కలెక్టరేట్ మీకోసం సమావేశ మందిరంలో సంయుక్త కలెక్టర్ ఎం.నవీన్, సహాయ కలెక్టర్ ఫర్హీన్ జాహిద్, డిఆర్ఓ చంద్రశేఖర రావు, అదనపు ఎస్పీలు వీవీ నాయుడు, సత్యనారాయణలతో కలసి తుఫాను ముందస్తు సన్నద్ధత సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మొంథా తుఫాను కారణంగా జిల్లాలో ఈనెల 27, 28, 29 తేదీలలో అతి భారీ 2లో



## రహదారి కూడలిలో
# ప్రమాదకరంగా పెద్ద గొయ్యి
### సతమతమవుతున్న వాహనదారులు

**హనుమాన్ జంక్షన్ మేజర్ న్యూస్ :** బాపులపాడు మండలం జాతీయ రహదారికి అనుసంధానంగా ఉండే ప్రధాన రహదారుల రోడ్ల కూడలి వద్ద దారుణంగా భారీ గొయ్యి ఏర్పడడంతో వాహనదారులు,ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. విజయవాడ రోడ్ నుంచి నూజివీడు రోడ్డు తిరిగే హనుమాన్ జంక్షన్ నాలుగు రోడ్ల మలుపు వద్ద భారీగా గొయ్యి ఏర్పడి ప్రమాదకరంగా తయారయింది.

గతంలో డ్రైనేజీ మరమ్మతులు చేసేందుకు నేషనల్ హైవే అధికారులు చేపట్టిన తవ్వకాల మూలంగా భారీ గొయ్యి ఏర్పడింది.ఇటీవల ఎడతెరిపి లేకుండా వర్షాలు కురుస్తుండడంతో భారీగా నీరు చేరడంతో కుంగిపోయి, రోడ్డు మధ్యలో పెద్దగొయ్యి ఏర్పడడంతో ద్విచక్రవాహనదారులకు శాపంగా మారింది. వేగంగా వచ్చే ద్విచక్ర వాహనదారులతో పాటు భారీ వాహనాలు అదుపుతప్పి పడిపోయి ప్రమాదాలకు గురవుతున్నారు. ఈ గొయ్యిని కవర్ చేస్తూ ఏడాది క్రితమే నేషనల్ హైవే అధికారులు మరమ్మతులు చేపట్టినా మూన్నాళ్ల ముచ్చటగానే మిగిలింది.

తారు,సిమెంట్ పోయి వాహనదారుల ఒళ్లు హూనం చేస్తున్నాయని, తీరూ తెన్నూ లేని రోడ్ల మీద ప్రయాణంతో వాహనాలు దెబ్బతింటున్నాయి ప్రజలు గగ్గోలు పెడుతున్నారు. సంవత్సరాలు గడుస్తున్న అధికారులు గొయ్యి పడినచోట బాగు చేయకపోవడం ప్రజలకు నిత్యం నరకం చూపిస్తోంది. రాత్రిపూట గుంట కనపడక వాహనదారులు నాన్న అవస్థలు పడుతున్న అధికారులు పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గొయ్యి వద్ద ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని బిక్కుబిక్కుమంటూ ప్రయాణాలు చేయాల్సిన పరిస్థితి ఏర్పడిందని, ఏమాత్రం ప్రమాదం జరిగినా భారీ నష్టం జరిగే అవకాశం ఉండటంతో వాహనదారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

మిగతా 2లో...



### పోలీస్ స్టేషన్లలో విద్యార్థులకు
## ఓపెన్ హౌస్, వ్యాసరచన పోటీలు





**విజయవాడ క్రైం, మేజర్ న్యూస్ :** దేశ రక్షణ, అంతర్గత పరిరక్షణ, శాంతి భద్రతల పరిరక్షణ,ప్రజా శాంతి భద్రతల పరిరక్షణ కోసం అరాచక శక్తుల అణచివేసే క్రమంలో విధి నిర్వహణలో అశువులు బాసిన అమర పోలీసు వీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా వారి త్యాగనిరతికి చిహ్నంగా వారికి శ్రద్ధాంజలి ఘటిస్తూ విధి నిర్వహణలో పోలీసు వారు చేసిన త్యాగాలను గుర్తు చేసుకుంటూ సమాజ సేవలో ధైర్యసాహసాలు ప్రదర్శించి వారి ప్రాణాలను త్యాగం చేసిన పోలీసు అమర వీరుల అత్యున్నత త్యాగనిరతికి శ్రద్ధాంజలి ఘటిస్తూ ప్రతి సంవత్సరం అక్టోబర్ 21వ తేదీన "పోలీసు అమర వీరుల సంస్మరణ దినం" జరుపుకోవడం జరుగుతోంది. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర డి.జి.పి. హరీష్ కుమార్ గుప్తా ఆదేశాల మేరకు ది. 21.10.2025వ తేదీ నుండి ది.31.10.2025వ తేదీ వరకు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో అమరవీరుల సంస్మరణ దినోత్సవాలను వివిధ అంశాలపై రూపొందించిన కార్యక్రమాలు నిర్వహించారు. పోలీస్ అమరవీరుల సంస్కరణ దినం వారోత్సవాలలో భాగంగా శనివారం ఎన్.టి.ఆర్.జిల్లా పోలీస్ కమీషనరేట్ పరిధిలోని అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలోని పాఠశాలలలోని విద్యార్థులకు పోలీస్ స్టేషన్‌లో చేయు విధుల గురించి ఓపెన్ హౌస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. అదే విధంగా గవర్నర్ పేట పోలీస్ స్టేషన్ పరిధిలోని ఆయుర్వేదిక్ కళాశాల నందు విద్యార్థులకు వ్యాసరచనా పోటీలను నిర్వహించారు.



నందిగామ సబ్ డివిజన్ పరిధిలో రక్తదాన శిభిరం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ విద్యార్థు లకు పోలీస్ శాఖలో అధునిక పద్ధతిలో ఉపయోగిస్తున్న ఆయుధాలు, సైబర్ క్రైమ్ నేరాలను ఏవి ధంగా చేదిస్తున్నాము. వైర్ లెస్ సెట్ ను ఏ విధంగా ఉపయోగించాలి, కాల్స్ ఏవిధంగా మాట్లాడుతారు, ఫిర్యాదులను ఏవిధంగా స్వీకరించి బాధి తులతో ఏవిధంగా మాట్లాడుతారు, పోలీస్ స్టేషన్ లోని రికార్డ్స్ లను గురిం చి, పోలీసు వారు ఆధునిక సాంకేతికతను ఉపయోగించి ముందుకు వెళ్ళుతున్నామనే విషయాలపై విద్యార్థులకు తెలియజేసి అవగాహన కలిగించడం జరుగుతుందని తెలియజేశారు.



# ఎలాంటి ప్రాణ నష్టం జరగకూడదు

(మొదటిపేజీ తరువాయి)



వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు. వర్షంతో పాటు వేగంగా గాలులు కూడా వీస్తాయన్నారు. ఆ గాలులకు విద్యుత్ స్తంభాలు, చెట్లు పడిపోయే అవకాశం ఉందని, విద్యుత్ స్తంభాలను పునరుద్ధరించి విద్యుత్ సరఫరాకు అంతరాయం కలగకుండా చూడాలన్నారు. పడిపోయిన చెట్ల వలన రాకపోకలకు ముఖ్యంగా నిత్యవసర సరుకుల రవాణాకు ఇబ్బంది కలుగుతుందని, ఆ చెట్లను తొలగించేందుకు అవసరమైన రంపాలు, క్రేన్లు, రవాణా వాహనాలు తదితర సామాగ్రిని సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. డివిజన్ స్థాయిలో ఆర్డీవోలు, మండలాల్లో తహసీల్దారులు ఇన్సిడెంట్ కమాండర్లుగా వ్యవహరించి ప్రమాదాల నివారణకు ఎప్పటికప్పుడు అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. మండల ప్రత్యేక అధికారులు మండలాల్లో ఉండి పనులు పర్యవేక్షించాలన్నారు. వరద ముంపు ప్రాంతాలు ఎలాంటి ప్రాణ నష్టం జరగకుండా చాలా అప్రమత్తంగా ఉండాలన్నారు. వరదలు వచ్చినప్పుడు పంట కాలువలు డ్రైనేజీ కాలువలు ద్వారా సముద్రంలోకి వరద నీరు ప్రవహిస్తుందని మార్గమధ్యలో కాలువలు తెగిపోకుండా ముందుగానే బలహీనంగా ఉన్న వాటిని పటిష్ట పరచాలన్నారు. మత్స్యకారులు ఎవరు కూడా సముద్రంలోకి వేటకు వెళ్ళరాదని స్పష్టం చేశారు. ఎవరైనా వెళ్లి ఉంటే వెనక్కు తిరిగి వచ్చే విధంగా తగిన చర్యలు తీసుకోవాలన్నారు. గజ ఈతగాళ్లను ముందుగా మాట్లాడుకుని, పడవలను లైఫ్ జాకెట్లను తదితర సామాగ్రిని సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. బిఎస్ఎన్ఎల్ ఎయిర్టెల్ జియో మొబైల్ టవర్లు సజావుగా పనిచేసేలా చూడాలని, ఒకవేళ విద్యుత్కు అంతరాయం కలిగితే జనరేటర్లు కూడా అందుబాటులో ఉంచుకోవాలన్నారు. మంచినీటి సరఫరా పథకాల జలాశయాల్లో ఎప్పటికప్పుడు నీటిని నింపుకోవాలన్నారు. ప్రభుత్వ ఆసుపత్రులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు అన్నింటిలో విద్యుత్ సరఫరా నిర్వహణ సజావుగా జరగాలని, అవసరమైన అన్ని రకాల మందులు అందుబాటులో ఉంచుకోవాలన్నారు. సురక్షిత పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేసే ప్రదేశాల్లో వైద్య శిబిరాలను ఏర్పాటు చేయాలని, పాముకాటు మందులు తదితర కావలసిన మందులు సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. వాట్సాప్ గ్రూపులలో అధికారులందరికీ సూచనలు ఎప్పటికప్పుడు పంపడం జరుగుతుందని వాటిని గమనించుకొని క్షేత్రస్థాయిలో సజావుగా అమలయేల చూడాలన్నారు. మండల స్థాయి అధికారులందరూ, వీఆర్వోలు సచివాలయ సిబ్బంది వారి ప్రధాన కేంద్రాల్లో అందుబాటులో ఉండేలా జడ్పీ సీఈవో డిఎల్డిఓ, ఎంపీడీవోలను ఆర్డీవోలు తాసిల్దారులను చూసుకోవాలన్నారు. జిల్లా కేంద్రంలో ఇప్పటికే 08672 252572 ఒక కంట్రోల్ విభాగాన్ని ఏర్పాటు చేశామని అదేవిధంగా ఆర్డీవో కార్యాలయంలోనూ మండల తహసిల్దార్ కార్యాలయంలోనూ కంట్రోల్ విభాగాలను ఏర్పాటు చేసి ఎప్పటికప్పుడు తుఫాను పరిస్థితులను పర్యవేక్షించాలన్నారు. క్షేత్రస్థాయిలో జరుగుతున్న వివరాల నివేదికను ఎప్పటికప్పుడు జిల్లా కేంద్రానికి చేరవేయాలన్నారు. డివిజన్ స్థాయిలో తుఫాను, వరదలకు సంబంధించిన వార్తలు సర్కులేట్ అవుతుంటే వాటిపై వెంటనే స్పందించి తగిన చర్యలు ఎప్పటికప్పుడు తీసుకోవాలన్నారు. ఎక్కడైనా డ్రోన్లు అవసరమైతే వాటిని తప్పకుండా వినియోగించాలన్నారు. ప్రతి ప్రభుత్వ శాఖ అధికారి వారి కింది సాయి సిబ్బంది ఫోన్ నెంబర్లు సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. చిన్నపిల్లలు అంగన్వాడికి కేంద్రానికి రాకుండా వారికి ఇవ్వవలసిన పాలు గుడ్డు తదితర పోషకాహారాలను వారి ఇంటి వద్దకే చేరవేయాలన్నారు. గొర్రెలు, మేకలు తదితర పశువుల పెంపకం దారులు వారి ఇంటి వద్దనే ఉంచుకునేలా సమాచారం పంపించాలన్నారు. సహాయ పునరావాస కేంద్రాలకు చౌక దుకాణాలను అనుసంధానం చేయాలన్నారు. పునరావస కేంద్రాలుగా ఏర్పాటు చేస్తున్న ప్రదేశాల్లో ఆహారం వండేందుకు పంటవాళ్లను సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. వచ్చే వారంలో ప్రసవించనున్న గర్భవతులను రాకపోకులకు ఇబ్బంది కలగకుండా డయాలసిస్ కిమోతెరపి రోగులను కూడా ముందుగానే ఆసుపత్రులలో చేర్పించాలన్నారు.రహదారులు గాని వంతెనలు గాని కాజ్వేలు గాని గండిపడే అవకాశం ఉన్నచోట రాకపోకలు జరగకుండా సిబ్బందిని నియమించి నియంత్రించాలన్నారు. లోతట్టు ప్రాంతాల్లో నీరు నిల్వ ఉండకుండా తగిన యంత్ర పరికరాలను సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. పారిశుద్ధ్య కార్మికులకు ఉపయోగపడే వస్తువులను ముందుగానే కొనుగోలు చేసుకుని సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. గాలికి పడిపోయే బలహీనంగా ఉన్న హోర్డింగులను గాని పాత ఫ్లెక్సీలు గాని తొలగించాలన్నారు. వాహనాల రవాణా కోసం ఎలాంటి ఇబ్బంది కలగకుండా అన్ని పెట్రోల్ బంకులలో పెట్రోల్ డీజిల్ అందుబాటులో ఉంచుకోవాలన్నారు. పడిపోయే అవకాశం ఉన్న శిధిలమైన భవనాలు గాని పాత భవనాలను గాని తొలగించేందుకు తగిన చర్యలు తీసుకోవాలన్నారు. సంయుక్త కలెక్టర్ నవీన్ మాట్లాడుతూ బియ్యం పప్పు నూనె తదితర నిత్యవసర సరుకులు ఈనెల 26వ తేదీ ఆదివారం సాయంత్రంలోగా అన్ని చౌక దుకాణాలకు తప్పనిసరిగా చేరవేయాలన్నారు. ఈ విషయంలో ఆర్డీవోలు సంబంధిత ఆర్డీవోలు తహసీల్దారులు ఎలాంటి సమస్య రాకుండా పర్యవేక్షించాలన్నారు. ఈ సమావేశంలో మచిలీపట్నం, గుడివాడ, ఉయ్యూరు ఆర్డీవోలు స్వాతి,బాలసుబ్రమణ్యం, హేలా షారోన్, ఆర్డబ్ల్యూఎస్ పంచాయతీరాజ్ ఎస్ ఈ లు సోమశేఖర్, రమణ రావు, రహదారులు భవనాల ఈఈ లోకేష్, జడ్పీ డిప్యూటీ సీఈవో ఆనందరావు, డిఎస్ఓ మోహన్ బాబు, పౌరసరగాల సంస్థ జిఎం శివరాం ప్రసాద్, విద్యుత్ శాఖ ఎస్ ఈ సత్యానందం, డిఆర్డిఏ ద్వామా పి డీలు హరిహరనాద్, శివప్రసాద్, డిపిఓ డాక్టర్ జై అరుణ, మెప్మా పీడీ సాయిబాబు, జిల్లా వ్యవసాయ అధికారి ఎన్ పద్మావతి, డీఈవో రామారావు, జిల్లా రవాణా అధికారి శ్రీనివాసు,ఎస్సీ ఎస్టీ సంక్షేమ అధికారులు షాహిద్ బాబు, ఫణి ధూర్జటి, బీసీ సంక్షేమ అధికారి రమేష్ తదితర జిల్లా అధికారులు, మున్సిపల్ కమిషనర్ బాపిరాజు డిఎల్డిఓ లు, తహసిల్దారులు పాల్గొన్నారు.



## కలెక్టరేట్‌లో మొంథా తుపాను కంట్రోల్ రూమ్

(మొదటిపేజీ తరువాయి)

స్పష్టం చేశారు. లోతట్టు ప్రాంతాలపై ప్రత్యేకంగా దృష్టిసారించి.. అవసరం మేరకు పునరావాస శిబిరాలను ఏర్పాటుచేయాలన్నారు. విజయవాడ అర్బన్ పరిధిలోని కొండ ప్రాంతాల్లోని ప్రజలకు అవగాహన కల్పించాలని.. గర్భిణీ లు, వృద్ధులకు పరిస్థితినిబట్టి ముందే పునరావాస కేంద్రాల్లో ఆశ్రయం కల్పించాలని సూచించారు. కొండచరియలు విరిగిపడే ప్రమాదమున్న ఆవా సాల్లోని ప్రజలకు ముందుజాగ్రత్తగా పునరావాస కేంద్రాల్లో ఉంచి సౌకర్యా లు కల్పించాలన్నారు. ఇందుకు వైద్య ఆరోగ్య శాఖ, వీఎంసీ అధికారులు సమష్టిగా కృషిచేయాలన్నారు. చెరువులను కూడా పరిశీలించాలని.. గండ్లు పడే ప్రమాదమున్నట్లయితే అక్కడ పటిష్ట రక్షణ చర్యలు తీసుకోవాలని ఆదే శించారు. విద్యుత్ శాఖ అధికారులు కూడా అప్రమత్తంగా ఉండాలని.. ఎక్క డైనా విద్యుత్ సరఫరాకు అవాంతరాలు ఎదురైనా, స్తంభాలు పడిపోయి నా యుద్ధప్రాతిపదికన పరిస్థితిని చక్కదిద్దేందుకు సిద్ధంగా ఉండాలన్నారు. క్యాచ్ మెంట్ ఏరియాలో కురిసే వర్షాలతో కృష్ణానదితోపాటు వాగులు, వంకలకు వరద నీరు పోటెత్తే అవకాశమున్నందున నదికి వెళ్లే మార్గాలు.. వాగులు, వంకల వద్ద వరద హెచ్చరిక బోర్డులను తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని వాటిని ఎవరూ తొలగించకుండా చూడాలని కలెక్టర్ లక్ష్మీశ ఆదేశించారు.

## రహదారి కూడలిలో ప్రమాదకరంగా పెద్ద గొయ్యి



(మొదటిపేజీ తరువాయి)

వాహనదారుల అవస్తులు చూడలేక గతంలో ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు ఆదేశాల మేరకు కూటమి నాయకులు మరమ్మతులు చేయించారు.అయినా మళ్లీ యధాస్థితికి చేరి గుంట పెద్ద గోయిగా తయారై ప్రమాదకరంగా మా రింది. ఇప్పటికైనా అధికారులు తక్షణం స్పందించి మరమ్మతులు చేసి ప్రజలు ప్రాణాలు కాపాడవలసిందిగా ప్రయాణికులు,వాహన చోదకులు, సైనికులు కోరుతున్నారు.

# మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణను విరమించుకోవాలి

## మాజీ ఎమ్మెల్యే కైలే



**తోట్లవల్లూరు మేజర్ న్యూస్ :** రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మెడికల్ కళాశాలలను ప్రైవేటీకరణ చేయాలని ఆలోచన చేయడం విచారకరమని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి, పామర్రు నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు కైలే అనిల్ కుమార్ పేర్కొన్నారు. ప్రభుత్వం వెంటనే మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణను విరమించుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. మండల కేంద్రమైన తోట్లవల్లూరులో జరిగిన కార్యక్రమంలో పాల్గొన్న ఆయన ఈనెల 28వ తేదీన నియోజకవర్గ కేంద్రాలలో జరగనున్న వైయస్సార్సీపి ప్రజా ఉద్యమం గోడ పత్రికలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం చేపడుతున్న ప్రజావ్యతిరేక కార్యక్రమాల కారణంగా ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని పేర్కొన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం తమ పార్టీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన పిలుపు మేరకు ఆందోళనలు చేపడుతున్నామన్నారు. ఈ సందర్భంగా తోట్లవల్లూరు గ్రామంలో మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ చేపట్టిన రచ్చబండ – కోటి సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించారు. తమ సంతకాల సేకరణ కార్యక్రమానికి ప్రజల నుండి పెద్ద ఎత్తున మద్దతు లభిస్తోందని ఈ సందర్భంగా అనిల్ కుమార్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కైలే అనిల్ కుమార్ తో పాటు మండల పార్టీ అధ్యక్షులు కళ్లెం వెంకటేశ్వరరెడ్డి, జెడ్పిటిసి సభ్యుడు జొన్నల రామ్మోహన్ రెడ్డి, ఎంపీపీ రాజామణి, గ్రామ సర్పంచ్ పెనుమత్స రాధిక, గ్రామ పార్టీ అధ్యక్షులు చింతా రాజా తదితరులతో పాటు పెద్ద సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.




# సీఎం సహాయనిధితో పేదలకు ఆర్థిక భరోసా

## ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్

### తాజాగా 51 మందికి రూ.28.03 లక్షలు మంజూరు



**జి.కొండూరు మేజర్ న్యూస్ :** ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి మంజూరైన ఆర్థిక సాయాన్ని మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాదు శనివారం చెక్కులు, ఎల్.ఓ.సీల రూపంలో లబ్ధిదారులకు అందజేశారు. మైలవరం నియోజకవర్గ పరిధిలోని ఐదు మండలాల్లో 51 మందికి రూ. 28,03,743లు ఆర్థికసాయం తాజాగా మంజూరైంది. విజయవాడ రూరల్ మండలం గొల్లపూడిలోని ఎమ్మెల్యే కార్యాలయంలో 47 మందికి సీఎంఆర్ఎఫ్ రీ ఎంబర్స్ మెంట్ చెక్కులను, నలుగురికి లెటర్ ఆఫ్ క్రెడిట్ (ఎల్.ఓ.సి)లను, సీఎం చంద్రబాబు నాయుడు సందేశ పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ మాట్లాడుతూ లబ్ధిదారుల ఆరోగ్య పరిస్థితిపై వాకబు చేశారు. కూటమి ప్రభుత్వ హయాంలో సీఎంఆర్ఎఫ్ నుంచి సత్వరం ఆర్థికసాయం అందుతుందన్నారు. పేదలకు ఆర్థిక భరోసాగా ముఖ్యమంత్రి సహాయనిధిని నిలుస్తుందన్నారు. రెడ్డిగూడెం మండలంలోని ఏడుగురికి రూ. 2,20,209లు, మైలవరం మండలంలోని 20 మందికి రూ. 9,53,901లు, జి.కొండూరు మండలంలోని 9 మందికి రూ. 5,31,295లు, ఇబ్రహీంపట్నం మండలంలోని ఏడుగురికి రూ. 4,33,981లు, విజయవాడ రూరల్ మండలంలోని నలుగురికి రూ. 2,44,357లు మొత్తం 47 మందికి రూ. 23,83,743లు మంజూరైనట్లు ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్ వెల్లడించారు. ఇవికాక మరో నలుగురికి రూ. 4,20,000లు లెటర్ ఆఫ్ క్రెడిట్ కింద వైద్య సేవలు, శస్త్రచికిత్సల నిమిత్తం ఆర్థికసాయం మంజూరు అయినట్లు వెల్లడించారు. వీటిని సద్వినియోగం చేసుకోవాలని లబ్ధిదారులకు సూచించారు. ఎన్డీఏ కూటమి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్ట్ కుటుంబానికి ఎమ్మెల్యే యార్లగడ్డ పరామర్శ

**గన్నవరం, అక్టోబర్ 25, మేజర్ న్యూస్ :** ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన సీనియర్ జర్నలిస్ట్ నెక్కలపు శ్రీనివాసరావు కుటుంబాన్ని ప్రభుత్వ విప్ గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు పరామర్శించారు. శనివారం మధ్యాహ్నం ఎమ్మెల్యే యార్లగడ్డ గన్నవరం గౌడ పేటలోని శ్రీనివాసరావు నివాసానికి చేరుకుని శ్రీనివాస్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా యార్లగడ్డ మాట్లాడుతూ సుమారు 8 సంవత్సరాల క్రితం తాను నియోజవర్గానికి వచ్చినప్పటి నుండి శ్రీనివాస్‌తో పరిచయం ఉందని గుర్తుచేసుకున్నారు. ప్రజాశక్తిలో పనిచేస్తున్నప్పటికీ ఏ పార్టీకి కొమ్ము కాయకుండా వార్తలు రాసేవారని తెలిపారు. మృతి చెందిన శ్రీనివాసరావు కుటుంబానికి అన్ని విధాల అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు గౌడ పేటలోని స్థానికుల సమస్యలు అడిగి తెలుసు



కుని వాటి పరిష్కార దిశగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ఎమ్.సురేంద్ర సోదరి ఈశ్వర విజయ లక్ష్మి ఇటీవల మరణించగా సాయంత్రం శ్రీనగర్‌లోని విజయలక్ష్మి ఇంటికి వెళ్లి కుటుంబసభ్యులను పరామర్శించారు. గన్నవరం నియోజకవర్గ టీడీపీ క్లస్టర్ కన్వీనర్ షేక్ కరీముల్లా సోదరి షేక్ మస్తాన్ బీ ఇటీవల మరణించగా, మస్తాన్ బీ కుటుంబ సభ్యులను యార్లగడ్డ పరామర్శించారు. తదుపరి గన్నవరం మండలం దావాజీగూడెం గ్రామానికి చేరుకున్న యార్లగడ్డ ఇటీవల మరణించిన కోనేరు కృష్ణారావు చిత్రపటానికి యార్లగడ్డ పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో గన్నవరం మండల టీడీపీ అధ్యక్షులు గూడపాటి తులసి మోహన్, ఎంపీటీసీ పటమట రంగారావు, వైస్ ఎంపిపి కొమ్మరాజు సుధీర్, టీడీపీ నాయకులు గొంది నరేంద్ర, ఎంపీటీసీ మద్దినేని వెంకటేశ్వరా వు, నాగార్జున, రంగబాబు, కొమ్మరాజు సుధీర్, పా లడుగు నాని, మన్నెం శ్రీనివాసరావు, ధర్మారావు, కారంపూడి సాంబయ్య, బస్సే నాగప్రసాద్, కొసరా జు రాము, తదితర టీడీపీ, జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## పేకాట శిబిరంపై పోలీసులు దాడి

**మొవ్వ మేజర్ న్యూస్ :** కృష్ణాజిల్లా ఎస్పీ వి. విద్యాసాగర్ నాయుడు ఆదేశాల మేరకు గుడివాడ ఎస్ డి పి ఓ వి.ధీరజ్ వినీల్ పర్యవేక్షణలో పామర్రు సి ఐ వి సుభాకర్ కూచిపూడి ఎస్.ఐ. కె.ఎన్.విశ్వనాద్ ఆధ్వర్యంలో మండల పరిధిలోని పెద ముత్తేవి గ్రామంలో పేకాట ఆడుతున్న ఆరుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేసి వారి వద్ద నుంచి 8 వందల రూపాయలు నగదును స్వాధీనం చేసుకున్నట్లు కూచిపూడి ఎస్.ఐ కె.ఎన్. విశ్వనాధ్ తెలిపారు.

## పర్యావరణ పరిరక్షణ సామాజిక బాధ్యత

### ఇన్చార్జి ప్రిన్సిపల్ జాలాది సత్యనారాయణ



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** విద్యార్థి దశలోనే పర్యావరణ పరిరక్షణపై అవగాహన పెంచాలని పిఎం శ్రీ కేంద్రీయ విద్యాలయ ఇన్చార్జి ప్రిన్సిపల్ జాలాది సత్యనారాయణ పేర్కొన్నారు. స్థానిక పీఎం శ్రీ కేంద్రీయ విద్యాలయాలో ఐటీసీ, వావ్ వారి సంయుక్త ఆధ్వర్యంలో విద్యార్థుల నుంచి పాత పుస్తకాలు పేపర్లు సేకరణ కార్యక్రమం శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొక్కలు పెంచడంతోపాటు పర్యావరణ పరిరక్షణకు పిల్లలలో అవగాహన కల్పించడానికి ఐ టి సి,వెల్ బీయింగ్ అవుట్ ఆఫ్ వేస్ట్ వావ్ వారి ఆధ్వర్యంలో ఇంటర్ స్కూల్ రీసైకిలింగ్ ఛాంపియన్షిప్ కార్యక్రమం నిర్వహించడం అభినందనీయమని అత్యధికంగా 26 కేజీల బరువు గల పాత పుస్తకాలను అందించిన ఒకటో తరగతి ఏ సెక్షన్ విద్యార్థి కే.బి ముగిలు కు ప్రథమ బహుమతిని అందజేశారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ పుస్తకాలు తయారు చేయాలంటే చెట్లను నరకాల్సిన అవసరం ఉందని అలా పర్యావరణాన్ని పరిరక్షించే చెట్లను కాపాడడానికి విద్యార్థి దశలోనే పిల్లలు వారి పాత పుస్తకాలను ఇచ్చి కొన్ని చెట్లు కాపాడుకోవడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో వావ్ ప్రతినిధి బి రాజు ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## స్వామిత్వ సర్వేను పరిశీలించిన డీఎల్‌పీవో రజావుల్లా



**పెడన మేజర్ న్యూస్ :** స్వామిత్వ రీ సర్వే పనులు త్వరితగతిన పూర్తి చేయాలని బందరు డి ఎల్ పి ఓ రాజా వల్ల అన్నారు. ఈ మేరకు ఆయన మండల పరిధిలో జరుగుతున్న స్వామిత్వ రీ సర్వే పనులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు పెడన డిప్యూటీ ఎంపీడీవో ఎం. నాగిరెడ్డి కూడా ఉన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మడక గ్రామంలో జరుగుతున్న స్వామిత్వ సర్వే పనులను త్వరితగతిన పూర్తి చేయాలని చెబుతూ ఇప్పటికే పలు గ్రామాల్లో పూర్తయిన స్వామిత్వ నివేదికలను కూడా పరిశీలించి, సర్వే సిబ్బందికి పలు సూచనలు జారీ చేశారు. బల్లిపర్రు, పుల్లపాడు గ్రామాలకు సంబంధించిన నివేదికలను పరిశీలించి, రికార్డులు కచ్చితంగా నమోదు చేయాలని, గ్రామస్థులకు అవగాహన కల్పిస్తూ నోటీసులు అందజేయాలని సూచించారు. ప్రస్తుతం మడక గ్రామంలో జరుగుతున్న రీ సర్వేలో గ్రామస్థులు సిబ్బందికి పూర్తిగా సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ సచివాయాలయాలకు చెందిన సర్వేయర్లు పాల్గొన్నారు.



## సుబ్రహ్మణ్యేశ్వర స్వామి సన్నిధిలో నాగుల చవితి వేడుకలు

**నాగాయలంక అక్టోబర్ 25 మేజర్ న్యూస్ :** నాగాయలంక గ్రామములో వేంచేసి ఉన్న అతి పురాతన సుబ్రహ్మణ్యేశ్వర స్వామి దేవస్థాన ప్రాంగణంలో నాగుల చవితి పర్వదినం సందర్భంగా మహిళలు అధిక సంఖ్యలో విచ్చేసి పుట్టలో పాలు పోసి పసుపు కుంకుమలతో కర్పూర హారతులతో దూపదీప నైవేద్యాలతో స్వామివారిని భక్తితో పూజా కార్యక్రమాలు చేసినారు అనంతరం దేవస్థాన ప్రాంగణంలో స్వయంభుగా వెలిసిన శ్రీవల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారిని పరిమళ పుష్పాలతో పప్పు చలిమిడి నైవేద్యము విశేషాలంకారాలు శ్రీ వల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారు లింగాకారములో ఉన్న ఆ మహాదేవునికి భక్తులు పాలాభిషేకం చేసి వారి వారి కోరికలను నెరవేర్చుమని స్వామి వారిని ప్రార్థించినారు. లింగేశ్వర స్వామివారికి అభిషేక కార్యక్రమాలు చేసినారు. అనంతరం చుట్టు పక్కల ప్రాంతాల నుండి విచ్చేసినటువంటి భక్తులు పూజా కార్యక్రమాలు నిర్వహించి పాడి పంటలు సిరి సంపదలు ఆయురారోగ్యాలు కలగజేయమని ఆ మహాదేవ దేవుని శ్రీ వల్లి దేవసేన సమేత శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారిని భక్తితో ప్రార్థించినారు.

## భక్తి శ్రద్ధలతో నాగులచవితి పర్వదినం



**చల్లపల్లి, మేజర్ న్యూస్ :** నాగుల చవితి పర్వదినాన్ని భక్తులు శనివారం భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. కార్తీకమాసం కావటంతో వేకువజామునే స్నానమాచరించిన భక్తులు నాగపుట్టల వద్దకు వెళ్లి భక్తిశ్రద్ధలతో పుట్టలో పాలుపోసి నైవేద్యాలు సమర్పించారు. చల్లపల్లి రాధానగర్లో 6వ నెంబరు కాలువగట్టున ఉన్న నాగేంద్రస్వామి ఆలయానికి భక్తులు పెద్దఎత్తున తరలివెళ్లి పుట్టలో పాలుపోశారు. మండల పరిధిలోని పాతమాజేరు నాగేంద్రస్వామి పుట్టకు భక్తులు బారులుతీరారు. నాదెళ్లవారిపాలెం, యార్లగడ్డ తదితర గ్రామాల్లో నాగపుట్టలో భక్తులు పాలుపోయగా, శివాలయాల ఆవరణలోని పుట్టల్లోనూ పాలుపోసి శివుడిని దర్శించుకుని పూజలు చేశారు.

## మోపిదేవిలో ఘనంగా నాగులచవితి వేడుకలు

### ప్రారంభించిన ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్

### పుట్టలో పాలు పోసిన ఎమ్మెల్యే బుద్ధప్రసాద్



**మోపిదేవి మేజర్ న్యూస్ :** మోపిదేవి శ్రీ వల్లి దేవసేన సమేత శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి దేవస్థానంలో నాగులచవితి వేడుకలను అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ ప్రారంభించారు. శనివారం తెల్లవారు ఝామున 2:30 గంటలకు మోపిదేవి దేవస్థానానికి కుటుంబ సమేతంగా విచ్చేసిన ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ - విజయలక్ష్మి దంపతులు, నియోజకవర్గ యువనాయకులు మండలి వెంకట్రామ్ - సాయి సుప్రియ దంపతులు నాగ పుట్టలో పాలు పోసి ప్రత్యేక పూజలు చేశారు. గర్భాలయంలో కొలువై ఉన్న స్వామివారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా వారిని దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో డిప్యూటీ కమిషనర్, చల్లపల్లి ఎస్టేట్ దేవాలయాల ఈఓ దాసరి శ్రీరామ వరప్రసాదరావు, సూపరింటెండెంట్ అచ్యుత మధుసూధనరావు ఘనంగా సత్కరించి స్వామివారి చిత్రపటం, ప్రసాదం బహుకరించారు. వేద పండితులు ఘనంగా ఆశీస్సులు అందచేశారు. అధికారులు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

# ఘనంగా నాగుల చవితి వేడుకలు



**హనుమాన్ జంక్షన్ మేజర్ న్యూస్ :** బాపులపాడు మండల వ్యాప్తంగా నాగులచవితి పండుగను ప్రజలు శనివారం అత్యంత భక్తిశ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు. భక్తులు వేకువ వజామునే లేచి పవిత్రస్నానాలను ఆచరించిన అనంతరం పొలాల్లో ఉన్న పుట్టల వద్దకు వెళ్లి పుట్టను పరిశుభ్రం చేసి,చుట్టూ ముగ్గులు వేసి,రంగురంగుల పువ్వులతో అందంగా అలంకరించారు. అనంతరం పుట్ట కలుగుల్లో పాలు, గుడ్లు, చలిమిడి, చిమ్మి, వడపప్పు, పసుపు, కుంకుమలు వేసి పూజలు చేశారు. రైతు కష్టానికి సాయంగా ఉంటూ పంటలు బాగా పండి తమ కుటుంబాలు సుఖసంతోషాలతో విరాజిల్లేలా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆపై పుట్ట చుట్టూ ప్రదక్షిణలు చేస్తూ, చిన్నారులు బాణసంచా కాల్చి సంబరాలు చేసుకున్నారు. కొత్తపల్లిలోని నాగేంద్రస్వామి ఆలయంలోని పుట్టలకు భక్తులు ప్రత్యేక పూజ నిర్వహించారు. కానుమోలు శివారులోని నాగేంద్ర సహిత హనుమాన్ ఆలయంలో అర్చకుడు రంగాచారి అధ్వర్యంలో పొట్లూరి సీతారాంప్రసాద్, పవన్ దంపతులు ప్రత్యేక అభిషేక పూజలు నిర్వహించారు. పెరికీడు గ్రామంలోని శ్రీముక్తికాంతా సమేత ముక్తేశ్వర స్వామి దేవస్థానంలో గల నాగశిలకు అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అధికసంఖ్యలో భక్తులు, మహిళలు పాల్గొన్నారు. భూమి లోపల నివశిస్తూ పంటలకు నష్టం చేసే క్రిమికీటకాదులను సంహరిస్తూ పరోక్షంగా రైతుకు సహకరించే పాములను కృతజ్ఞతతో అరాధించడమే నాగులచవితి ముఖ్యఉద్దేశమని అర్చకులు శ్యామ్, వేణు వివరించారు. ఆరుగొలను, తిప్పనగుంట, వీరవల్లి, ఉమామహేశ్వరపురం, తదితర గ్రామాల్లో భక్తిశ్రద్దలతో నాగులచవితి పూజలు నిర్వహించారు.

## ప్రజలంతా నాగేంద్రుని ఆశీస్సులతో సుభిక్షంగా ఉండాలి

### కృష్ణాజిల్లా తెలుగు రైతు అధ్యక్షులు గోపు సత్యనారాయణ



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** ప్రజలంతా నాగేంద్రుని ఆశీస్సులతో సుభిక్షంగా సుఖమయంగా ఉండాలని కృష్ణాజిల్లా తెలుగు రైతు అధ్యక్షులు గోపు సత్యనారాయణ అన్నారు. మచిలీపట్నం రూరల్ మండలం కానూరు గ్రామంలో శనివారం నాగుల చవితి సందర్భంగా ఘనంగా పుట్ట దగ్గర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం "గోపు"ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాగుల చవితి పర్వదినం నాడు ఆ సదాశివుడి, నాగేంద్రుడి, కరుణాకటాక్షాలు అందరిపై ఉండాలని, ప్రజలకు సుఖశాంతులు అనుగ్రహించాలని కోరుకొన్నారు. అదేవిధంగా ప్రజలు, రైతులు, కార్మిక, శ్రామికులు, బడుగు బలహీన వర్గాల వారు అందరూ సుఖసంతోషాలతో సుభిక్షంగా ఉండాలని ప్రార్థించారు. సీ హెచ్ అయ్యప్ప, బొలిశెట్టి నాని, గోపు వెంకటరమణ, ఈ.సత్యనారాయణ, గోపు ప్రతాప్ నరేష్, చిన్నా, గోపు నాగ మహేష్ బాబు, ఈ.ఏసు, బొలిశెట్టి రంగా, వంకా కాశి, ఈ.నాగరాజు, వీర నాని ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.



## నాగుల చవితి పర్వదినాన భక్తులతో కిటకిటలడిన దేవాలయాలు

**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** నాగుల చవితి పర్వదినాన పలుచోట్ల పుట్టలు వద్ద భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని చలిమిడి వడపప్పు, ఆవు పాలు, కోడిగుడ్లు, నువ్వుల చిమ్మిరి, సీతాఫలాల గుజ్జు, త్యాగలు బుర్రగుజ్జు, అరటి పండ్లు, జామకాయలు, బెల్లం, మొదలగునవి పుట్ట వద్ద నాగేంద్ర స్వామికి సమర్పించినారు. రాబర్ట్ సన్ పేట శ్రీ రామలింగేశ్వరస్వామి,దేవాలయంలో తెల్లవారు జామున నుండీ భక్తులు పాలు పోసి దర్శనాలు చేసుకుని ప్రసాదాలు స్వీకరించారు. ఆలయ ఈవో సమ్మెట ఆంజనేయస్వామి, మురళీ ఏర్పాట్లు పర్యవేక్షించారు. సుల్తానగరంలోని సుబ్రహ్మణ్యేశ్వర స్వామి దేవాలయం వద్ద జనం కోసం ఏర్పాటు చేసిన పుట్టయందు భక్తులు పాలు పోసినారు. పత్తులాబాదు వంతెన వద్ద నెలకొల్పిన సుబ్రహ్మణ్యేశ్వర స్వామి పుట్ట యందు కూడా పాలు పోసి ప్రసాదాలు స్వీకరించారు. హౌసింగ్ బోర్డ్ పార్కులో ఉన్న పుట్ట వద్ద భక్తులు పాల్గొని భక్తిశ్రద్ధలతో పాలు పోసి స్వామివారికి నైవేద్యాలు పెట్టారు. పలుచోట్ల పుట్టల వద్ద భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# నాగ సాయిబాబా దీక్ష మందిరంలో నాగులచవితి వేడుకలు.



**విజయవాడ రూరల్, మేజర్ న్యూస్ :** మండలంలో పి నైనవరంలోని షిరిడి సాయిబాబా కాలనీ లో నాగ సాయి బాబా దీక్ష మందిరం ప్రాంగణంలో స్వయంభుగా వెలిసి భక్తుల కోరికలు నెరవేరుస్తున్న నాగేంద్ర స్వామి పుట్ట వద్ద నాగుల చవితి పండగ సందర్భంగా పుట్టలో పాలు పోసే భక్తులకు నాగ సాయి బాబా దీక్ష మందిరం వారు ఉచితంగా ఆవు పాలు ఏర్పాటు చేశారు, రాధాకృష్ణ భక్త బృందం వారిచే భజన కార్యక్రమం ఏర్పాటు చేసినారు. గత ఏడు సంవత్సరాలు కంటే ఈ సంవత్సరం ఎంతో ఘనంగా ఎంతో వైభవంగా జరిగినది. నాగేంద్ర స్వామి పుట్ట వద్ద భక్తులు టపాసులు కాలుస్తూ ఎంతో ఘనంగా, వైభవంగా, కోలాహలంగా విజయవాడ రూరల్ మండలం లోని భక్తులందరూ పెద్ద సంఖ్యలో ఎంతో భక్తి శ్రద్ధలతో జరుపుకున్నారు. భజన బృందం వారికి సన్మానాలు జరిపినారు అని ఆలయ ధర్మకర్త పీరాభి లాల్ బాషా తెలిపారు.





బెంజ్ సర్కిల్ సర్వీస్ రోడ్డులో..

# వర్షపు నీటి నిల్వలు ఉండకుండా శాశ్వత పరిష్కారం





## ఔట్ ఫాల్ డ్రైన్ నిర్మాణం

## నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేయాలని నగరపాలక సంస్థ కమిషనర్ ఆదేశాలు

**విజయవాడ కార్పొరేషన్, మేజర్ న్యూస్ :** బెంజ్ సర్కిల్ సర్వీస్ రోడ్డులో వర్షపు నీటి నిల్వలు ఉండకుండా శాశ్వత పరిష్కారం దిశగా నిర్మిస్తున్న ఔట్ ఫాల్ డ్రైన్ నిర్మాణ పనులను త్వరగా పూర్తిచేయాలని విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర అన్నారు. శనివారం ఉదయం తన పర్యటనలో భాగంగా పటమటలంక, బెంజ్ సర్కిల్ సర్వీస్ రోడ్, రాణి గారి తోట, పరిసర ప్రాంతాలన్నీ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. బెంజ్ సర్కిల్ సర్వీస్ రోడ్, పటమటలంక వర్షపు నీటి నిల్వలను రోడ్డుపైన ఉండకుండా, డ్రైన్ ప్రవాహం లో ఎటువంటి ఆటంకం లేకుండా నిర్మిస్తున్న బెంజ్ సర్కిల్ సర్వీస్ రోడ్ ఔటఫాల్ డ్రైన్ లను కమిషనర్ ధ్యానచంద్ర హెచ్ ఎం పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ వర్షం పడినప్పుడల్లా బెంజ్ సర్కిల్ సర్వీస్ రోడ్, పటమటలంక, పరిసర ప్రాంతాలన్నీ వర్షపు నీటి తో ఉండకుండా శాశ్వత పరిష్కారానికై ఔట్ ఫర్ డ్రైవ్ నిర్ణయించి తద్వారా ఆ నీటిని బందరు కాలువలో చేర్చుటకు అధికారులను ఆదేశించారు. అందులో భాగంగా నిర్మిస్తున్న ఔట్ ఫాల్ డ్రైన్ నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. పూర్తయ్యేలోపు వర్షం ఎప్పుడు పడినా మొన్సూన్ రెస్పాన్సివ్ టీం అప్రమత్తంగా ఉంటూ వర్షపు నీటి నిల్వలను ఎప్పటికప్పుడు తొలగించాలని, అధికారులు పర్యవేక్షిస్తుండాలని అన్నారు. తదుపరి రాణి గారి తోట వద్దగల అన్న క్యాంటీన్ ను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అన్న క్యాంటీన్లో వచ్చే ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా అధికారులు ఎప్పటికప్పుడు తమ తమ అన్న క్యాంటీన్ ను పరిశీలిస్తూ ఏ చిన్న మరమతునున్న వెంటనే 15 నిమిషాల వ్యవధిలో పూర్తి స్థాయిలో వాటి మరమ్మతులు చేయాలని, నోడల్ ఆఫీసర్లు తమ తమ అన్న కాంటీన్‌ను ప్రతిరోజు కచ్చితంగా పరిశీలించాలని అధికారులను ఆదేశించారు. ఈ పర్యటనలో జోనల్ కమిషనర్ కె. షమ్మీ, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సామ్రాజ్యం, అసిస్టెంట్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ గోపాలకృష్ణ నాయక్, సిబ్బంది పాల్గొన్నారు.





# అకాల వర్షాలతో పంటల సంరక్షణపై కెవికె శాస్త్రవేత్తల సూచనలు





**పమిడిముక్కల, మేజర్ న్యూస్ :** ఆచార్య ఎన్.జి. రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం పరిధిలోని ఘంటసాల కృషి విజ్ఞాన కేంద్రం (కెవికె) శాస్త్రవేత్తల బృందం స్థానిక పమిడిముక్కల మండలంలోని గురజాడ, గోపువానిపాలెం గ్రామాలలో క్షేత్రస్థాయిలో పర్యటించింది. అకాల వర్షాల వల్ల పంటలకు నష్టం జరగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై రైతులకు పలు సూచనలు అందించారు. ఈ సందర్భంగా కెవికె సమన్వయకర్త డాక్టర్ డి.సుధారాణి మాట్లాడుతూ ప్రస్తుతం వరి పంట ఈనిక దశ నుండి గింజ పాలు పోసుకునే దశలో ఉందని తెలిపారు. ఈ సమయంలో కురుస్తున్న అధిక వర్షాలకు పంట దెబ్బతిని తాలు గింజలు ఏర్పడే అవకాశం ఉందని ఆమె ఆందోళన వ్యక్తం చేశారు. వర్షాల వల్ల వరిలో మాని పండు తెగులు ఆశించే ఆస్కారం ఉందని, దీని నివారణకు వర్షాలు తగ్గుముఖం పట్టిన తర్వాత ఎకరానికి 200 మిల్లీలీటర్ల చొప్పున ప్రొపికొనజోల్ ద్రావణాన్ని పిచికారీ చేయాలని సూచించారు. నీట మునిగిన చెరుకు పొలాలలో వడలు తెగులు సోకే ప్రమాదం ఉన్నందున, నివారణకు లీటరు నీటికి మూడు గ్రాముల కాపర్ ఆక్సీక్లోరైడ్ లేదా ఒక మిల్లీలీటరు ప్రొపికొనజోల్ కలిపి పిచికారీ చేసుకోవాలని శాస్త్రవేత్తలు రైతులకు తెలిపారు. ముందుగా ఆయా గ్రామాల్లోని వరి చెరకు పసుపు పంటలను శాస్త్రవేత్తల బృందం పరిశీలించింది. ఈ కార్యక్రమంలో శాస్త్రవేత్త డాక్టర్ రేవతి, గ్రామ వ్యవసాయ సహాయకులు విజయ్, సుజాత, పలువురు రైతులు పాల్గొన్నారు.



## స్వచ్ఛమైన గాలి, ఆరోగ్యవంతమైన జీవనం కోసం ప్రతి ఒక్కరూ పెరట్లో మొక్కలు పెంచాలి

### జిల్లా కలెక్టర్ సతీమణి పృథ్వి కళ్యాణి



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** స్వచ్ఛమైన గాలి, ఆరోగ్యవంతమైన జీవనం కోసం ప్రతి ఒక్కరూ పెరట్లో మొక్కలు పెంచాలని జిల్లా కలెక్టర్ సతీమణి పృథ్వి కళ్యాణి పిలుపు నిచ్చారు. శనివారం ఉదయం నగరంలోని గాంధీనగర్ ఉదయపు నడక మిత్రమండలి భవనంలో ఏపీ యోగాసభ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న యోగా తరగతుల్లో జిల్లా కలెక్టర్ సతీమణి కుటుంబ సభ్యులతో కలిసి యోగాసనాలు, ప్రాణాయామాలు చేశారు. అనంతరం వారు యోగా సభ్యులతో కలిసి మంచినీటి సీసాలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్రతి ఒక్కరూ మొక్కలు నాటడంతోపాటు వాటిని పెంచాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.ప్రస్తుతం ఎక్కడ చూసినా శబ్ద కాలుష్యం, వాయు కాలుష్యం వలన స్వచ్ఛమైన గాలి లభించడం లేదన్నారు. మొక్కల పెంచడం వలన స్వచ్ఛమైన ఆక్సిజన్ ప్రతి ఒక్కరికి లభించి ఆరోగ్యంగా ఉండేందుకు దోహదపడతాయన్నారు. ఈ కార్యక్రమంలో యోగా గురువులు రమేష్, వడ్డీ శ్రీనివాసు, సమాచార శాఖ వెంకటేశ్వర ప్రసాదు, అశోక్ మాస్టర్, ఆర్ డి ప్రసాద్, జగన్, రేఖా, రాజకుమారి, సౌమ్య, కళ్యాణి తదితర యోగా సభ్యులు పాల్గొన్నారు.

## గోపువానిపాలెంలో కోటి సంతకాల సేకరణ



**పమిడిముక్కల మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని గోపువానిపాలెం గ్రామంలో ప్రభుత్వ వైద్య కళాశాలల ప్రైవేటీకరణను నిరసిస్తూ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కోటి సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించారు. మాజీ శాసనసభ్యులు కైలే అనిల్ కుమార్ ఆదేశాల మేరకు శనివారం మండల పార్టీ అధ్యక్షులు యలమంచిలి గణేష్ బాబు నేతృత్వంలో ఆ పార్టీ నాయకులు ఇంటింటికి తిరిగి సంతకాల సేకరణ చేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మహిళా విభాగం జిల్లా కార్యదర్శి కోలవె న్ను పద్మ, పలువురు స్థానిక నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## కోటి సంతకాల సేకరణకు విశేష స్పందన



**పమిడిముక్కల మేజర్ న్యూస్ :** కూటమి ప్రభుత్వం ప్రభుత్వ వైద్య కళాశాలలను ప్రైవేటీకరణ చేయడాన్ని నిరశిస్తూ చేపట్టిన రచ్చబండ – కోటి సంతకాల సేకరణ కార్యక్రమానికి ప్రజల నుండి విశేష స్పందన లభిస్తోందని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి, పామర్రు మాజీ శాసనసభ్యులు కైలే అనిల్ కుమార్ పేర్కొన్నారు. పమిడిముక్కల మండల పరిధిలోని మంటాడ గ్రామంలో శనివారం సాయంత్రం నిర్వహించిన రచ్చబండ – కోటి సంతకాల సేకరణ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైద్య కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా తాము చేపట్టిన సంతకాల కార్యక్రమంలో నియోజకవర్గ పరిధిలోని ప్రతి గ్రామంలోనూ ప్రజల నుండి విశేష స్పందన వస్తోందని, ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి సంతకాలు చేస్తున్నారని పేర్కొన్నారు. మండల పార్టీ అధ్యక్షులు యలమంచిలి గణేష్ బాబు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఆ పార్టీకి చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.



## వైభవంగా శ్రీవెంకటేశ్వరస్వామి వారి ఆలయ వార్షికోత్సవం

**చల్లపల్లి, మేజర్ న్యూస్ :** చల్లపల్లి మండలం మంగళాపురం శ్రీనగర్ కాలనీ అంబేద్కర్ నగర్‌లోని శ్రీప్రసన్న వెంకటేశ్వరస్వామివారి ఆలయ నాల్గవ వార్షికోత్సవం శనివారం అంగరంగ వైభవంగా జరిగింది. ఉదయం వార్షికోత్సవ పూజా కార్యక్రమాల్లో భాగంగా విష్వక్సేన పూజ, పుణ్యాహవాచన, అగ్నిప్రతిష్ఠాపన, ప్రధాన హోమములు, శ్రీభూ సమేత ప్రసన్న వెంకటేశ్వర స్వామి వారి కళ్యాణం వైభవోపేతంగా జరిగాయి. మధ్యాహ్నం భక్తులకు అన్నసమారాధన నిర్వహించారు. మచిలీపట్నం ఎంపీ వల్లభనేని బాలసౌరి వార్షికోత్సవ కార్యక్రమంలో పాల్గొని పూర్ణాహుతిలో ద్రవ్యాలు సమర్పించారు. స్వామి అమ్మవార్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు చేయగా, ఆలయ మర్యాదలతో ఎంపీ బాలసౌరిని సన్మానించారు. చల్లపల్లి డీసీ చైర్మన్ నిడమానూరి దిలీప్కుమార్, సొసైటీ ఛైర్పర్సన్ పరుచూరి వెంకటేశ్వరరావులు ఆలయంలో పూజలు చేయగా వారిని సత్కరించారు. కూటమి నేతలు పరుచూరి కమలాకరరావు, ముచ్చు సుబ్రహ్మణ్యం, పేరం నాంచారయ్య, తూము తాతయ్య తదితరులు పాల్గొనగా, ఆలయ ధర్మకర్త తూము కృష్ణమోహనరావు, కమిటీ అధ్యక్షుడు తూము వెం కటేశ్వరరావు, మల్లా వసంతరావు, మిట్ట ప్రసాద్, దాసరి అర్జున, తండు నాగరాజు, ఆరిగ సుధాకర్, నీలా వెంకటేశ్వరరావు తదితరులు ఏర్పాట్లు పర్యవేక్షించారు.

## రోడ్డు ప్రమాదంలో మరణించిన కుటుంబానికి చేయూత అందించిన పాస్టర్స్



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** సెప్టెంబర్ 2వ తేదీ చల్లపల్లి హైవే లో రోడ్డు ప్రమాదములో అసువులు బాసిన పాస్టర్ ప్రేమ్ రాజు కుటుంబానికి స్థానిక సేవకులు అండగా నిలబడ్డారు. ఏ సహాయం కావాలన్నా మేమున్నామని ఆ కుటుంబానికి అండదండలు అందించారు.శనివారం ఉదయం 10 గంటలకు ఆంధ్ర,తెలంగాణ నలుమూలల నుండి మచిలీపట్నం పాస్టర్స్ అసోసియేషన్ సేవకులు, డీసీఎంఎస్ చైర్మన్ బండి రామకృష్ణ చేతుల మీదుగా లక్ష రూపాయలు వితరణగా అందించారు. బండి రామకృష్ణ వారి బిడ్డల చదువు కొరకు భవిష్యత్తులో తన వంతుగా సహాయాన్ని అందిస్తామని, పాస్టర్ కుమార్తె చదువుకై వారి కాలేజీలో ఉచితంగా సీటు ఇచ్చి చదివిస్తామని వాగ్దానం చేశారు. పాస్టర్స్ అందరూ సమైక్యంగా కలిసి పనిచేయడం సంతోషంపదగిన పరిణామం అన్నారు. కమిటీ సభ్యులు ఐపీసీ కరుణ్ కుమార్, చాట్ల వెస్లీ,కొండేటి దానియేల్ రాజు, టీవీ జాషువా, విక్టర్ పాల్, అర్జా సురేష్, సంతోష్, కంఫర్ట్ విజయ్,లాజరస్, బందారు జాకబ్, జై రాజు తదితరులు ఈ కార్యక్రమానికి హాజరై కుటుంబానికి చేదోడువాదోడుగా ఉంటామన్నారు.

## ఫిరోజ్‌ను పరామర్శించిన గద్దె క్రాంతి కుమార్



**విజయవాడ కార్పొరేషన్, మేజర్ న్యూస్ :** శనివారం ఉదయం తెల్లవారు జామున గుండెపోటు వచ్చి లబ్బీపేట వై.వి. రావు హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న టీడీపీ రాష్ట్ర కార్యదర్శి, మైనార్టీ నాయకుడు ఎస్. ఫిరోజ్ ను శనివారం ఉదయం టీడీపీ యువ నాయకుడు గద్దె క్రాంతి కుమార్ హిస్పిటల్ కు వెళ్లి పరామర్శించారు. వైద్యులతో మాట్లాడి ఫిరోజ్ ఆరోగ్య పరిస్థితి గురించి అడిగి వివరాలు తెలుసుకున్నారు. ఫిరోజ్ సతీమణి సల్మా సుల్తానా,, ఫిరోజ్ సోదరుడు ఆసిఫ్ తో పాటు వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు. ఫిరోజ్ త్వరగా కోలుకొని ప్రజా సేవలోకి తిరిగి రావాలని, ఆయన సేవలు పార్టీకి అవసమని గద్దె క్రాంతి కుమార్ ఆకాంక్షించారు. గద్దె క్రాంతి కుమార్ తో పాటు భాగం సాయి ప్రసాద్, షేక్.సిరాజ్, మహమ్మద్ ఇంతియాజ్, సలీం తదితరులు ఉన్నారు.

# ఎమ్మెల్యే సేవలు మాకు వద్దు



**ఏ.కొండూరు మేజర్ న్యూస్ :** తిరువూరు నియోజకవర్గ ఎమ్మెల్యే కొలికిపూడి శ్రీనివాసరావు సేవలు మాకు వద్దు అంటూ మండల టీడీపీ నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. శనివారం మండల కేంద్రమైన ఎ కొండూరు తెలుగు దేశం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తిరువూరు ఏఎంసీ మాజీ ఛైర్మన్ అలవాల రమేష్ రెడ్డి, మండల టీడీపీ అధ్యక్షుడు భరోతు పీక్లా నాయక్, పలువురు టీడీపీ నాయకులు మాట్లాడుతూ ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని) ఎన్నికలకు రెండు సంవత్సరాల ముందు నుండే కోట్లాది రూపాయలతో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించారని,ఏ. కొండూరు మండలంలోని కిడ్నీ బాధితులను ఆర్థికంగా ఆదుకున్నారని, అలానే విజయవాడ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని ట్రస్ట్ ఆధ్వర్యంలో అనేక సేవా కార్యక్రమాలతోపాటు, అన్నా క్యాంటీన్లు, వాటర్ ప్లాంట్ల తో పాటు తిరువూరు నియోజకవర్గ అభివృద్ధికి కోట్లాది రూపాయలు ఖర్చు చేశారన్నారు. ఎంపీ కేసినేని విమర్శించే స్థాయి నీకు లేదని, నిన్న మొన్నటి వరకు ఎంపీ దయాదాక్షిణాల వల్లే నేను ఎమ్మెల్యేని అయ్యానని చెప్పుకున్న నీవు ఈరోజు ఎంపీని అవినీతిపరుడుగా చిత్రీకరించాలని చూస్తున్నావని, నువ్వు ఎమ్మెల్యేగా ఎన్నికైన నియోజకవర్గంలో వైసిపి నాయకులతో కుమ్మక్కై నీవు చేస్తున్న అవినీతి అక్రమాలను ప్రజలు గమనిస్తూనే ఉన్నారని, నీ అవినీతి అక్రమాల చిట్టా అధిష్ఠానం వద్ద పూర్తిస్థాయిలో ఉందన్నారు. నీవు ఎమ్మెల్యేగా ఎన్నికైన నుంచి తిరువూరు నియోజకవర్గంలో నీకు వచ్చే ఆదాయ వనరులపైనే దృష్టి పెట్టి అక్రమ సంపాదన సంపాదిస్తున్నావని ఆరోపించారు. తిరువూరు నియోజకవర్గం లో తెలుగుదేశం పార్టీకి ఎమ్మెల్యే కొలికిపూడి తీవ్ర నష్టం కలిగించారని, ఇప్పటికైనా తెలుగుదేశం పార్టీ బ్రతకాలంటే త్వరలో జరగబోయే స్థానిక సంస్థలు ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీకి చెందిన అభ్యర్థులు విజయం సాధించాలంటే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, టీడీపీ జాతీయ కార్యదర్శి నారా లోకేష్, రాష్ట్ర క్రమశిక్షణ సంఘం, రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు జోక్యం చేసుకొని ఎమ్మెల్యే ను వెంటనే భర్త రఫ్ చేసి, తిరువూరు నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీని కాపాడాలని, ఇదే విషయాన్ని మండల తెలుగుదేశం పార్టీ తీర్మానం చేసి అధిష్టానానికి పంపిందని వీరి ఈ సందర్భంగా తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా ఎస్టీ సెల్ అధ్యక్షుడు బాణావతు భీమా నాయక్, మండల బిసి నాయకులు, చీమలపాడు పీఏసీఎస్ అధ్యక్షుడు బెజవాడ శంకర్, పిన్నమనేని శ్రీనివాసరావు,పిఏసిఎస్ అధ్యక్షులు అత్తునూరి శ్రీనివాస్ రెడ్డి, ఎలినేని కృష్ణారావు, చల్లపల్లి కృష్ణారావు, బత్తుల కృష్ణ, కె.చిట్టిబాబు, ఎం. హరిబాబు, గ్రామ పార్టీ అధ్యక్షులు కొప్పుల శౌరి, కోమటి వెంకటేశ్వరరావు, వెంపాటి స్వామి, సర్పంచ్ బి.చిట్టిబాబు, కేశావతు వసుంధర రావు, షేక్ సురేష్, షేక్ మొహిద్దీన్, సగ్గుర్తి శ్రీనివాసరావు, బాబు రెడ్డి, మలమంటి విజయ రావు, తిరువూరు నియోజకవర్గ తెలుగు మహిళ అధ్యక్షురాలు బలుసూరి నాగ పద్మ,జి. పాండురంగారావు, మాజీ సర్పంచ్ చందు నాయక్, ఆదం షరీఫ్, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# మండలి వెంకట కృష్ణారావుకి ఘననివాళి



**నాగాయలంక అక్టోబర్ 25 మేజర్ న్యూస్ :** నాగాయలంక గ్రామంలోని షిరిడి సాయిబాబా దేవస్థానం వద్దగల మండలి వెంకట కృష్ణారావు విగ్రహానికి భావదేవరపల్లి తెలుగుదేశం పార్టీ ప్రెసిడెంట్ ముమ్మారెడ్డి రాజశేఖర్, బొందాడ గణపతి పూలమాలవేసి శ్రద్ధాంజలి ఘటించినారు. కార్యక్రమంలో భాగంగా స్వర్గీయ మండలి వెంకట కృష్ణారావు స్వగ్రామమైన భావదేవ రపల్లి గ్రామం నుండి కూనపరెడ్డి.నాగమల్లేశ్వరరావు మాజీ నీటి సంఘం అధ్యక్షులు చందు పూర్ణచంద్రరావు బావ దేవరపల్లి సర్పం చ్ మండలి ఉదయ్ భాస్కర్ మాజీ గ్రామ పార్టీ టీడీపీ ప్రెసిడెంట్ ఆవుల పాండురంగారావు మాజీ పిఏసిఎస్ డైరెక్టర్ పేటేటి శ్రీనివా సరావు తెలుగుదేశం పార్టీ(బూత్ కన్వీనర్)మత్తి నాగేశ్వరరావు నాలుగో వార్డ్ సభ్యులు భావదేవరపల్లి ఏడవ వార్డు సభ్యులు కొప్పు ల సుబ్బారావు మాజీ వైస్ ప్రెసిడెంట్ బోగాది. విష్ణువర్ధనరావు, ముమ్మారెడ్డి.శ్రీనివాసరావు కొప్పుల శివప్రసాద్ బుచ్చిబాబు నాగాయలంక డిస్ట్రిబ్యూటర్ కమిటీ చైర్మన్ బండ్రెడ్డి నాగ మల్లికార్జున్ (చిన్నబాబు) మండల తెలుగుదేశం పార్టీ నాయకులు మెండు లక్ష్మణ్ రావు రే మాల బాబురావు భారతీయ జనతా పార్టీ మండల ప్రెసిడెంట్ గుడివాక శివాజీ బిజెపి సీనియర్ నాయకులు లతా మోహన్ గుడివాక శివరావు తానంకి చంటి భోగాది సతీష్ పేర్ల భీమేశ్వరరావు మండలి వెంకటకృష్ణా రావు అభిమానులు పెద్దలు పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేశారు. అనంతరం వెంకట కృష్ణారావు స్వగ్రామమైన భావదేవరపల్లి గ్రామంలో నుండి విచ్చేసినటువంటి నాయకులు కార్యక్రమానికి విచ్చేసినటువంటి వారికి మిఠాయిలు పంచి కార్యక్రమాన్ని జయప్రదం చేసినారు.

# కూటమి ముందుచూపుతో సాగర్ ఆయకట్టు చెరువులకు జలకళ



**హనుమాన్ జంక్షన్ మేజర్ న్యూస్ :** కూటమి ప్రభుత్వం ముందుచూపుతో కూడిన సహకారం వల్లే నాగార్జునసాగర్ ఎడమకాలువ 3వజోన్ పరిధిలోని ఆయకట్టు గ్రామాల్లోని చెరువులు నిండుకుండల్లా జలకళను సంతరించుకుంటున్నాయని ఎన్ఎస్ఎల్సీ ప్రాజెక్ట్ కమిటీ వైస్ చైర్మన్ అళ్ల గోపాలకృష్ణ అన్నారు.బాపులపాడు మండలం కొత్తపల్లి గ్రామంలోని పొట్టకాయగుంట చెరువులో చేరుతున్న సాగర్ వరదజలాలకు శనివారం రైతులు, టీడీపీ నాయకులతో కలిసి ప్రత్యేక పూజ నిర్వహించారు. సాగర్ జలాలను వృథాకానివ్వకుండా చెరువులను నింపుకోవాలని సూచించారు. దీని వల్ల భూగర్భజలాల పెంపొందించుకోవచ్చన్నారు. ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు కృషితో ఆయుకట్టు చివరి గ్రామాలకు కూడా సాగర్ వరదజలాలు అందేలా చర్యలు తీసుకోవడం జరిగిం దన్నారు. మడిచర్ల డీసీ పరిధిలోని వేల్పుచర్ల, మడిచర్ల, కొక్కిరపాడు, భోగాపురం నీటిసంఘాల పరిధిలోని చెరువును ఇంకా సాగర్ జలాలతో నింపాల్సిఉన్నందున ఎగువన ఉన్న ఆయుకట్టు రైతులు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ప్రస్తుతం తుఫాన్ హెచ్చరిక నేపధ్యంలో స్థానిక రైతులు నీటి వృధాను అరికట్టేలా చెరువు కట్టను బలోపేతం చేసుకుంటూ తగుజాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్పీ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వీఎస్ జయరాజు, మడిచర్ల డీసీ చైర్మన్ దేవినేని సత్యనారాయణ, టీడీపీ మండల అధ్యక్షుడు, రాష్ట్ర మాల కార్పొరేషన్ డైరెక్టర్ దయాల రాజేశ్వరరావు, కొత్తపల్లి టీడీపీ అధ్యక్షుడు వల్లూరిపల్లి నాని, బిళ్లనపల్లి నీటి సంఘ అధ్యక్షుడు కాకుమాను గోపి, పల్నాటి భాస్కరరావు, అక్కినేని రవికుమార్, కోరం దానియేలు, తదితర రైతులు పాల్గొన్నారు.

# ఆకాంక్షిత బ్లాకుల అభివృద్ధికి జిల్లా యంత్రాంగం చేపట్టిన చర్యలు భేష్



**విజయవాడ బ్యూరో, మేజర్ న్యూస్ :** ఆకాంక్షిత బ్లాకుల కార్యక్రమం (అస్పిరేషనల్ బ్లాక్స్ ప్రోగ్రాం) అమలవుతున్న పెనుగంచిప్రోలు, ఇబ్రహీంపట్నం మండలాల అభివృద్ధికి జిల్లా యంత్రాంగం మంచి చర్యలు చేపట్టిందని కేంద్ర ప్రభారీ అధికారి నేలపట్ల అశోక్ బాబు ప్రశంసించారు. స్థానిక కలెక్టరేట్లోని శ్రీ పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో శనివారం జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ అధ్యక్షతన జరిగిన ఆకాంక్షిత బ్లాకుల సమావేశంలో కేంద్ర ప్రభారీ అధికారి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేంద్ర ప్రభారీ అధికారి నేలపట్ల అశోక్ బాబు మాట్లాడుతూ... జిల్లా యంత్రాంగం చేపట్టిన చర్యల వల్ల పెనుగంచిప్రోలు మండలంలో 25 సూచికల్లో, ఇబ్రహీంపట్నం మండలంలో 18 సూచికల్లో 100% లక్ష్యాన్ని సాధించినట్లు చెప్పారు. మిగిలిన సూచికల్లో కూడా సంతృప్త స్థాయిని సాధించాలని సూచించారు. ఈ మండలాలలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, పాఠశాలలు, రైతు సేవ కేంద్రాలు, చెత్త నుండి సంపద కేంద్రాలు మెరుగ్గా ఉన్నాయని కితాబిచ్చారు. కొండపల్లి బొమ్మలను వివిధ రకాల ఆకృతుల్లో రూపొందించాలని సూచించారు. పాఠశాలల్లో మంచి మార్కులతో ఉత్తీర్ణత శాతం పెంపుపై దృష్టిసారించాలని, కొండపల్లి కోటను పర్యాటకంగా అభివృద్ధి చేయడానికి మరిన్ని చర్యలు చేపట్టాలని సూచించారు. జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ మాట్లాడుతూ.... ఆకాంక్షిత బ్లాకుల లో మెరుగైన ఫలితాల సాధనకు స్మార్ట్ వ్యవసాయాన్ని (స్మార్ట్ అగ్రికల్చర్) చేపడుతున్నామని చెప్పారు. ఏబీపీ కార్యక్రమంలో భాగంగా ఆరు కీలక సూచికల్లో 100% సంతృప్త స్థాయి చేరుకోవడానికి 2024 జూలైలో ప్రత్యేక డ్రైవ్ ద్వారా ప్రధానమంత్రి "సంపూర్ణత అభియాన్" కార్యక్రమం ప్రారంభించారని చెప్పారు. జిల్లాలోని రెండు ఏబీపీ మండలాల్లోనూ ఆరు సూచికల్లో 100% లక్ష్యాలు సాధించి నీతి ఆయోగ్ నుంచి జిల్లా, మండల అధికారులు బంగారు పతకాలు, ప్రశంస పత్రాలు పొందినట్లు తెలిపారు. ఇదే స్ఫూర్తితో మిగిలిన సూచికల్లోనూ సంతృప్త స్థాయి సాధిస్తామని తెలిపారు. ఆకాంక్షిత బ్లాకుల కార్యక్రమంలో ఏ.కొండూరు మండలాన్ని కూడా చేర్చాలని కోరారు. అంతకుముందు కలెక్టరేట్ లోని ఇగ్నైట్ సెల్ లో డిఆర్డిఏ విభాగం ఏర్పాటుచేసిన స్టాల్ ను కేంద్ర ప్రభారీ అధికారి ఎన్. అశోక్ బాబు, జిల్లా కలెక్టర్ డాక్టర్ జి. లక్ష్మీశతో కలసి ప్రారంభించారు. ఇగ్నైట్ సెల్ లో ఏర్పాటుచేసిన వన్ గ్రామ్ గోల్డ్, మగ్గం వర్క్, పేపర్ తో తయారుచేసిన బొమ్మలు, పచ్చళ్ళు, పౌడర్ల స్టాళ్లను పరిశీలించారు. మహిళలు ఎంటర్ప్రెన్యూర్లుగా ఎదగడానికి ఇగ్నైట్ సెల్ దోహదం చేస్తుందని కేంద్ర ప్రభారీ అధికారి అన్నారు. ఈ కార్యక్రమంలో విజయవాడ ఆర్డిఓ కే. చైతన్య, నందిగామ ఆర్డిఓ కే. బాలకృష్ణ, జిల్లా రెవెన్యూ అధికారి లక్ష్మీ నరసింహం, ముఖ్య ప్రణాళిక అధికారి వై. శ్రీలత, జడ్పీ సీఈవో కేకే నాయుడు, కె.ఆర్.ఆర్.సి.స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ పోసిబాబు, డిఎంహెచ్వో సుహాసిని, డిఆర్డిఏ పిడి నాంచారయ్య, వివిధ శాఖల జిల్లా అధికారులు, పెనుగంచిప్రోలు, ఇబ్రహీంపట్నం మండలాల తహసిల్దార్లు, ఏబిఎఫ్ (అస్పిరేషనల్ బ్లాక్ ఫెలోస్) లు, కలెక్టరేట్ సిబ్బంది పాల్గొన్నారు.

# వక్ఫ్ ఆస్తుల పరిరక్షణకు ఉమీద్ పోర్టల్‌లో తప్పనిసరిగా నమోదు చేయాలి.

**వక్ఫ్ ఆస్తులను కాపాడటం... ప్రతీ ముతవల్లి, కమిటీ సభ్యుని బాధ్యత**

**డిసెంబర్ 6 లోపు వక్ఫ్ ఆస్తుల నమోదు ప్రక్రియ పూర్తి చేయాలి**

**రాష్ట్ర వక్ఫ్ బోర్డ్ కార్యాలయంలో ప్రాజెక్ట్ మానిటరింగ్ యూనిట్ ఏర్పాటు చేశాం**

**ఏపీ వక్ఫ్ బోర్డ్ చైర్మన్ షేక్ అబ్దుల్ అజీజ్**



**విజయవాడ, మేజర్ న్యూస్ :** నూతనంగా అమల్లోకి వచ్చిన ఉమీద్ యాక్ట్ ప్రకారం, రాష్ట్రంలోని అన్ని వక్ఫ్ ఆస్తులు, మసీదులు, దర్గాలు, మదరసాలు తప్పనిసరిగా డిజిటల్ రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని వక్ఫ్ సంస్థల నిర్వాహకులకు ఏపీ వక్ఫ్ బోర్డ్ చైర్మన్ అబ్దుల్ అజీజ్ పిలుపునిచ్చారు. ప్రతి వక్ఫ్ సంస్థ తమ జిల్లాలోని ఇన్స్పెక్టర్ ఆడిటర్ ఆఫ్ వక్ఫ్ కార్యాలయాన్ని సంప్రదించి అవసరమైన పత్రాలతో రిజిస్ట్రేషన్ పూర్తి చేయాలని ఆయన సూచించారు. ఉమీద్ పోర్టల్ ద్వారా వక్ఫ్ ఆస్తుల వివరాలు, ఆక్వాఫ్ జాబితా, కొత్త వక్ఫ్ రిజిస్ట్రేషన్, ఆక్వాఫ్ రిజిస్టర్ నిర్వహణ, ముతవల్లి ఖాతాల సమర్పణ, ఆడిట్ రిపోర్ట్ ప్రచురణ,, వక్ఫ్ బోర్డు సమావేశాల నిర్ణయాలు, విధానాలు, నిర్ణయాల ప్రచురణ సమగ్రంగా నిర్వహించబడతాయని ఆయన తెలిపారు. ఈ పోర్టల్‌లో నమోదు చేయబడిన ఆస్తుల వివరాలు ప్రభుత్వ డేటాబేస్‌లో భద్రపరచ బడతాయని తెలిపారు. తద్వారా వక్ఫ్ భూములపై అక్రమ ఆక్రమణలు, మోసపూరిత రిజిస్ట్రేషన్లు అరికట్టబడతాయని స్పష్టం చేశారు. నమోదు కాని వక్ఫ్ ఆస్తులు చట్టపరంగా వివాదాస్పద భూములుగా పరిగణించబడతాయని వాటికి వక్ఫ్ బోర్డు నుండి రక్షణ లేదా సహాయం లభించదని అన్నారు. పూర్వీకులు వక్ఫ్ ఆస్తులు ఉమ్మత్‌కు ఇచ్చిన పవిత్ర అమానత్ అని, వాటిని కాపాడటం ప్రతి ముతవల్లి, కమిటీ సభ్యుని ధార్మిక, చట్టబద్ధ బాధ్యత అని గుర్తు చేశారు. ఉమీద్ పోర్టల్‌లో నమోదు చేయడం మన సమాజ భవిష్యత్తును కాపాడే కర్తవ్యమని అన్నారు.

రాష్ట్రంలోని అన్ని వక్ఫ్ సంస్థలు 2025 డిసెంబర్ 6లోపు తమ ఆస్తుల నమోదు ప్రక్రియను పూర్తిచేయాలని సూచించారు. దీని కొరకు మే నెలలోనే రాష్ట్ర వక్ఫ్ బోర్డ్ కార్యాలయంలో ప్రాజెక్ట్ మానిటరింగ్ యూనిట్ ఏర్పాటు చేశామని తెలిపారు. నమోదు ప్రక్రియలో ఎవరికైనా ఏమైనా సందేహాలు ఉన్నా, ఏదైనా సహాయం కావాలన్న హెల్ప్ లైన్ నెంబర్ 9490044933 కు సంప్రదించాలని కోరారు.

# కొలికపూడిని చూసి ప్రజలు ఓటు వేయలేదు.. సైకిల్ గుర్తుకి ఓటు వేశారు

**వైసీపీకి కోవర్ట్‌గా ఎమ్మెల్యే కొలికపూడి తయారయ్యాడు**

**ఎమ్మెల్యే కొలికపూడి పై ఆగ్రహం వ్యక్తం చేసిన టీడీపీ మైనార్టీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మహమ్మద్ ఫతావుల్లాహ్**



**విజయవాడ మేజర్ న్యూస్ :** తిరువూరులో ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావును చూసి ప్రజలు ఓట్లు వేయలేదని, తెలుగుదేశం పార్టీకి ఓటు వేశారని టీడీపీ మైనార్టీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మహమ్మద్ ఫతావుల్లాహ్ అన్నారు. ఎంపీ కేశినేని శివనాథ్ పై ఎమ్మెల్యే కొలికపూడి చేసిన వ్యాఖ్యలను తీవ్ర స్థాయిలో ఖండించారు. ఈ మేరకు శనివారం ఫతావుల్లాహ్ తన కార్యాలయం నుంచి ఒక ప్రకటన విడుదల చేశారు. ఎన్నికల సమయంలో చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కావాలనే సంకల్పంతో స్థానికుడివి కాకపోయిన తిరువూరు నియోజకవర్గ ప్రజలు ఓట్లు వేయటం జరిగిందన్నారు. ఎమ్మెల్యే కొలికపూడి గెలుపు ఆయన చరిష్మా కాదన్నారు. ఎమ్మెల్యే గా కొలికపూడి గెలిచి అసెంబ్లీలో అడుగుపెట్టడానికి కారణమైన ఎంపీ కేశినేని శివనాథ్ పై నిరాధారమైన ఆరోపణలు చేయటం వైసిపికి కోవర్టుగా మారాడనటానికి నిదర్శనమన్నారు. ఎమ్మెల్యేగా గెలిచిన నాటి నుంచి ప్రజలను, టీడీపీ నాయకులు, కార్యకర్తలు ఇబ్బందులకు గురిచేయటంతో వారంతా విసిగిపోయి కొలికపూడి ఎమ్మెల్యే గా పనికి రాదని, టీడీపీ నుంచి సస్పెండ్ చేయాలంటూ మండలాలు,గ్రామాల్లో తీర్మానాలు చేస్తున్నారని తెలిపారు. భారీ మెజార్టీ తో గెలిపించిన ప్రజల నుంచి ఇలాంటి పరిస్థితి తెచ్చుకున్న ఎమ్మెల్యే కొలికపూడికి సిగ్గుండాలన్నారు. అదే విధంగా తిరువూరు నియోజకవర్గ నుంచి ఎమ్మెల్యే కొలికపూడిని బయటికి పంపించటానికి కూడా సిద్ధంగా వున్నారని చెప్పారు. ఎంపీ కేశినేని శివనాథ్ పై కొలికపూడి చేసిన వ్యాఖ్యలు దొంగే దొంగ అన్నట్లు వుందన్నారు..వైసిపి నాయకులతో అంటకాగుతూ కొలికపూడి చేసే అవినీతి, అక్రమాలు తిరువూరు నియోజకవర్గ ప్రజలందరికీ తెలుసునన్నారు. మరోసారి ఎంపీ కేశినేని శివనాథ్ పై తప్పుడు ఆరోపణలు చేస్తే తిరువూరులోనే బడిత పూజ చేస్తారంటూ హెచ్చరించారు. తెలుగుదేశం పార్టీకి నష్టం కలిగించేలా ప్రవర్తిస్తే తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, నాయకులు సహించరని తెలిపారు.



## అగ్ని ప్రమాద నిరోధక అవగాహన

**విజయవాడ కార్పొరేషన్, మేజర్ న్యూస్ :** విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర ఆదేశాల మేరకు అగ్ని ప్రమాదాలను నిరోధించడానికి శనివారం ఉదయం సూర్యారావు పేట లో ఉన్న గౌతమ్ దయాబెటిక్ హాస్పిటల్, అజిత్ సింగ్ నగర్ లో ఉన్న సెయింట్ ఆన్స్ హాస్పిటల్ ను ఆకస్మిక తనిఖీ చేసారు వి యం సి సిబ్బంది. ఈ కార్యక్రమంలో అగ్ని ప్రమాదం జరగకుండా ఉండేందుకు తీసుకోవాల్సిన నిరోధక చర్యలు, అగ్ని ప్రమాద నిరోధక పరికరాలను ఉపయోగించు విధానము, అగ్ని ప్రమాదం జరిగినప్పుడు మంటలను ఎలా ఆర్పాలి, ఎటువంటి పరికరాలను ఉపయోగించాలి, ఫైర్ స్ప్రింక్లర్స్, స్మోక్ డిటెక్టర్స్, ఎక్కడెక్కడ అమర్చాలి, వాటి వలన స్మోక్ అలారం ఎలా వస్తుంది, అగ్ని ప్రమాదం జరగకుండా కాంప్లెక్స్ చుట్టూ ఫైర్ సేఫ్టీ మెజర్స్ ఏమేం ఉండాలి వంటి విషయాలపై వారికి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ ఫైర్ ఆఫీసర్ మల్యాద్రి, స్టేషన్ ఫైర్ ఆఫీసర్ కె. నరేష్, సిబ్బంది పాల్గొన్నారు.

## ఎరువుల దుకాణ యజమానులకు రూ. 1,03,000 జరిమానా

**జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ ఉత్తర్వులు**

**విజయవాడ, అక్టోబర్ 25, మేజర్ న్యూస్ :** ఎన్‌టీఆర్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ శనివారం పౌర సరఫరాల శాఖకు సంబంధించిన 6ఏ కేసులపై కోర్టు నిర్వహించారు. కేసులు నమోదైన వ్యక్తులను, కేసులు నమోదు చేసిన అధికారులను విచారించి ఎరువుల నిల్వల విషయంలో అవకతవకలకు పాల్పడిన ఎరువుల దుకాణ యజమానులకు రూ. 1,03,000 జరిమానా విధించారు. అదేవిధంగా 35.60 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యాన్ని ప్రభుత్వం పరం చేసేందుకు ఉత్తర్వులు జారీచేశారు. పీడీఎస్ బియ్యాన్ని అక్రమంగా రవాణా చేసేందుకు ఉపయోగించిన వాహన యజమానికి రూ. 25,000 జరిమానా విధించారు.

## 29, 30 తేదీలలో నిర్వహించే స్కిల్ టెస్టుకు అభ్యర్థులకు హాల్ టికెట్స్

**విజయవాడ, మేజర్ న్యూస్:** డా.ఎన్టీఆర్ ఆరోగ్య విజ్ఞాన విశ్వవిద్యాలయం మే నెల15వ తేదీన ప్రచురించిన నోటిఫికేషన్ ఆధారంగా సిస్టం అడ్మినిస్ట్రేటర్, కంప్యూటర్ ఆపరేటర్, డేటా ఎంట్రీ ఆపరేటర్ ఉద్యోగ నియామకాలకు సంబంధించి ఆన్లైన్లో అప్లై చేసిన అభ్యర్థులు తమ యొక్క హాల్ టికెట్స్‌లను యూనివర్సిటీ వెబ్సైటు https://drntr.uhsap.in నుండి డౌన్లోడ్ చేసుకోవాలని యూనివర్సిటీ రిజిస్ట్రార్ డా. వి రాధికా రెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 29,30 తేదీలలో నిర్వహించే స్కిల్ టెస్టుకు అభ్యర్థులు హాల్ టికెట్స్ తో పరీక్షా కేంద్రాలలో హాజరు కావలసి ఉంటుందని యూనివర్సిటీ రిజిస్ట్రార్ ఆ ప్రకటనలో తెలిపారు.

## జాతీయ సమైక్యతకు స్ఫూర్తి సర్దార్ వల్లభాయ్

**విజయవాడ, మేజర్ న్యూస్ :** జాతీయ సమైక్యత దినోత్సవాన్ని పురస్కరించుకొని సర్దార్ ఏ 150 లో భాగంగా దేశవ్యాప్తంగా అతిపెద్ద ప్రచార యాత్ర డిజిటల్ దశను ప్రారంభించటం గర్వంగా ఉందని కేంద్ర క్రీడలు, యువజన సంక్షేమం, భారత్, జిల్లా యువజన అధికారి సుంకర రాము తెలిపారు. నగరంలోని స్థానిక మై భారత్ ఆఫీస్ లక్ష్మి పతి నగర్ ఆటోనగర్‌లో సర్దార్ వల్లభాయ్ పటేల్ 150 వ జయంతి ఉత్సవాలను పురస్కరించుకొని దేశవ్యాప్తంగా నిర్వహించే ప్రత్యేక ప్రచార కార్యక్రమాల్లో భాగంగా శనివారం జిల్లాలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో మై భారత్ భారత్, జిల్లా యువజన అధికారి సుంకర రాము మాట్లాడుతూ భారత చరిత్రలో ఇంతకు ముందెన్నడూ లేనివిధంగా సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి రోజైన 31 అక్టోబర్ నుంచి నవంబర్ 25 వరకు అతి పెద్ద ప్రచారయాత్ర నిర్వహించడం జరగుతుందన్నారు. యువతలో ఐక్యత, దేశభక్తి భావాన్ని పెంపొందించే విధంగా అక్టోబర్ నెలలో దేశవ్యాప్తంగా అన్నిరాష్ట్రాలు, జిల్లాలలో సర్దార్@150 యూనిటీ మార్చ్‌ను నిర్వహించడం జరుగుతుంద˘న్నారు. ఎన్టీఆర్ జిల్లాలో మొత్తం రెండు పాదయాత్రలు త్వరలో నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ బి చిన్ని మాట్లాడుతూ ప్రచార కార్యక్రమాల్లో భాగంగా యోగా, ఆరోగ్య శిబిరాలు, అవగాహన కార్యక్రమాలు, మత్తు రహిత భారత ప్రతిజ్ఞలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ ప్రచారయాత్రలో కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రదర్శన నిర్వహిస్తామని, స్వచ్ఛత డ్రైవ్ లు, మై భారత్ వాలంటీర్లు, ఎన్ఎస్ఎస్ క్యాడెట్స్, ఎన్ఎస్ఎస్ యువత చురుకుగా పాల్గొంటారన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి డిస్టిక్ జనరల్ సెక్రెటరీ కె గణేష్ బిజెపి సీనియర్ లీడర్ పైలా సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# లోతట్టు ప్రాంత ప్రజలు సురక్షిత ప్రాంతాలకు తరలిరావాలి

## అధికారులు మొంథా తూఫాన్ సందర్భంగా అప్రమత్తంగా ఉండాలి

## విజయవాడ నగరపాలక సంస్థ ధ్యానచంద్ర



**విజయవాడ కార్పొరేషన్, మేజర్ న్యూస్ :** లోతట్టు ప్రాంత ప్రజలు సురక్షిత ప్రాంతాలకు తరలిరావాలని, అధికారులు మొంథా తూఫాన్ సందర్భంగా అప్రమత్తంగా ఉండాలని, విజయవాడ నగరపాలక సంస్థ ధ్యానచంద్ర శనివారం విజయవాడ రెవిన్యూ శాఖా, వివిఎంసి శాఖధిపతులు, సిబ్బందితో టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ టెలి కాన్ఫరెన్స్ లో రెవిన్యూ శాఖా తో సమన్వయముతో మొంథా తూఫాన్ సమయంలో ఎటువంటి ఇబ్బంది లేకుండా చూసుకోవాలని చూసుకోవాలి, వెలగలేరు, ప్రకాశం బ్యారేజ్ వద్ద ఏమినిటీను విధుల్లో ఉంచి, ప్రతి గంటకి బుడమేరు, కృష్ణ నాది నేటి మట్టం నివేదిక సమర్పించాలని అన్నారు.

వివిఎంసి సభధిత సమస్యలు తెలిచేయడానికి 247 కంట్రోల్ రూము ఏర్పాటు చెయ్యాలని అన్నారు. పునరావాస కేంద్రాలు పూర్తి స్థాయిలో అందుబా టులో ఉంచాలని అన్నారు. కొండ ప్రాంతాలలో, లోతట్టు ప్రాంతాలలో నివసిస్తున్న వారిని సురక్షిత ప్రాంతాలకు తరలించాలని అధికారులను ఆదేశించారు. అసురక్షితమైన హోర్డింగులు, ఫ్లెక్సీలు తొలగించాలని అన్నారు. ప్రతి సచివాలయం ఏమినిటీ, శనిటరీ, ప్లానింగ్ సెక్రటరీలు సంయుక్త పరిశీలన చేసి ప్రమాదకరమైనవి గుర్తించి, ఆ సమస్యలను వెంటనే గుర్తించి, పరిష్కరించాలని అన్నారు. అంతేకాకుండా రాపిడ్ రేస్పోన్స్ టీం ను ఏర్పాటు చేసుకోవాలని, ఏమైన సమస్య వచ్చినచో వెంటనే ఆ సమస్యను పారిష్కరించేల చర్యలు తీసుకోవాలని, ప్రమాదకరమైన వృక్షలను ఉద్యానవనం శాఖా వారు క్షేత్రస్థాయిలో పరిశీలించి, వాటి నివేదిక ను కమిషనర్‌కు సమర్పించాలని అన్నారు. ఈ టెలి కాన్ఫరెన్స్‌లో ఆర్ డి ఒ కె. చైతన్య, ఈస్ట్, వెస్ట్, నార్త్ యంఆర్ఒలు, వివిఎంసి శాఖాధిపతులు, సిబ్బంది పాల్గొన్నారు.

## తుఫాను దృష్ట్యా అత్యవసర పరిస్థితుల్లో సంప్రదించండి

### తహసీల్దార్ అనిల్



**పెదన, మేజర్ న్యూస్ :** మొంథా తుఫాను ప్రభావం దృష్ట్యా ప్రజల రక్షణకు ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు ఇంఛార్జి తహసీల్దారు కె. అనిల్‌కుమార్ తెలిపారు. ఈ మేరకు కార్యాలయంలో కంట్రోల్ రూమ్ను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన ఒక ప్రకటనలో మాట్లాడుతూ తుఫాను పరిస్థితులను పర్యవేక్షిస్తూ మండల ప్రజలు సురక్షిత ప్రదేశాల్లో ఉండాలని ఆయన సూచించారు. ఎదైనా అత్యవసర పరిస్థితులు, ప్రమాదాలు చోటు చేసుకుంటే వెంటనే పెదన తహసీల్దారు కార్యాలయంలో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూం నంబర్లకు సమాచారం అందించాలని కోరారు. కంట్రోల్ రూం ఫోన్ నంబర్లు 9849903978, 8790219499. ఈ కంట్రోల్ రూం 24 గంటల పాటు అందుబాటులో ఉంటుందని, పోలీస్, రెవెన్యూ, విపత్తు నిర్వహణ శాఖలతో పాటు ఇతర శాఖల సిబ్బంది సమన్వయంతో పనిచేస్తున్నారని తెలిపారు. మండలంలోని క్షేత్రస్థాయి సిబ్బంది అంతా ఎప్పటికప్పుడు ప్రజలకు సహాయం చేయడానికి సిద్ధంగా ఉండాలని తహసీల్దారు సూచించారు.

## పంచాయతీ కార్యదర్శులు హెడ్‌క్వార్టర్స్‌లోనే ఉండాలి



**పెదన, మేజర్ న్యూస్ :** మొంథా తుఫాను నేపథ్యంలో జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ ఆదేశాల మేరకు మండల పరిధిలోని పంచాయతీ కార్యదర్శులంతా హెడ్‌క్వార్టర్స్‌లో అందుబాటులో ఉండాలని ఎంపీడీవో ఎ. అరుణకుమారి కార్యదర్శులను ఆదేశించారు. ఈ మేరకు శనివారం ఆమె మండలంలోని జయంతి కాలనీ, కూడూరు, చేవేంద్ర, కమలాపురం గ్రామాల్లోని ఎంపీపీ పాఠశాలలను ఆయా గ్రామ సర్పంచులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె ఒక ప్రకటనలో మాట్లాడుతూ ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా పాఠశాల భవనాలు శిథిలావస్థకు చేరాయని మాట్లాడుతూ, విద్యార్థుల భద్రత దృష్ట్యా ప్రమాదకరమైన తరగతి గదులను తక్షణం పడవేసేందుకు చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. అక్టోబర్ 23 నుంచి 25 వరకు కురిసిన వర్షాల వల్ల జరిగిన నష్టాన్ని అంచనా వేయడం జరుగుతుందని పేర్కొన్నారు. రానున్న మొంథా తుఫాను దృష్ట్యా ఈ నెల 26 నుంచి 29 వరకు పంచాయతీ కార్యదర్శులు హెడ్‌క్వార్టర్స్‌లో అందుబాటులో ఉండాలని ఆమె స్పష్టం చేశారు. మండల ఎంపీడీవో కార్యాలయంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసినట్లు తెలిపిన అరుణకుమారి, ప్రజలు ఏవైనా సమస్యలు ఎదుర్కొంటే వెంటనే కంట్రోల్ రూంకు సమాచారం ఇవ్వాలని కోరారు. ఈ పరిశీలన కార్యక్రమంలో కమలాపురం సర్పంచ్ గుడిసేవ శ్రీనివాసరావు, నందమూరు సర్పంచ్ పరసా నరసింహారావు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

# స్పందించిన అధికారులు..తొలగించిన జనరేటర్లు






**గుడ్లవల్లేరు మేజర్ న్యూస్ అక్టోబరు 25 :** "ప్రమాద కారకాలుగా రోడ్డు మార్జిన్లలోని జనరేటర్లు" అంటూ అక్టోబరు 14న **నేటి దినపత్రిక సూర్యలో** వెలువడిన కథనానికి గుడ్లవల్లేరు పంచాయతీ స్పందించింది. ప్రైవేటు వ్యక్తులు గుడ్లవల్లేరు ప్రధాన రోడ్డు మార్జిన్లలో టిటిడి, పాలకేంద్రం మండపాలు, అర్బన్ బ్యాంకుల సమీపాలలో వదిలివేసిన జనరేటర్లు ప్రమాద కారకాలుగా మారాయి. ప్రధాన రోడ్లలో వాహనాల రద్దీ ఏర్పడినప్పుడు వృద్ధులు, పాఠశాలలకు వెళ్ళే విద్యార్థులు, సైకిస్టులు, ద్విచక్ర మోటారు వాహకులకు ప్రమాద హేతువులయ్యాయి. ప్రమాద పరిస్థితులను పరిశీలించిన శానిటరీ ఇన్స్పెక్టర్ పవన్ కుమార్ తొలగిం చే చర్యలు చేపడతామని తెలిపారు. పంచాయతీ కార్యదర్శి ఎజెఎల్ నరసింహారావు, ప్రత్యేక అధికారుల అనుమతితో శానిటరీ ఇన్స్పెక్టర్ పవన్ కుమార్, పారిశుద్ధ్య నిర్వాహకులు మురాల నరేష్ లు రోడ్డు మార్జిన్లలో ప్రమాద హేతువులైన జనరేటర్లను శనివారం పారిశుద్ధ్య సిబ్బంది, ట్రాక్టర్లతో తొలగించి, పంచాయతీ కార్యాలయానికి తరలించారు. రోడ్డు మార్జిన్లలో ప్రమాద హేతువులను తొలగించిన పంచాయతీ అధికారులు, సిబ్బందికి విద్యార్థులు, వృద్ధులు, ద్విచక్ర వాహకులు కృతజ్ఞతలు తెలపడం విశేషం.



## మొంథా తుఫానుపై అప్రమత్తం కావాలి

**గుడ్లవల్లేరు మేజర్ న్యూస్ :** గుడ్లవల్లేరు మండల అభివృద్ధి అధికారి ఎండి ఇమ్రాన్ అధ్యక్షతన మండల పరిధిలోని అన్ని శాఖాధికారులతో అత్యవసర సమావేశం శనివారం మధ్యాహ్నం నిర్వహించబడింది. ఈ సమావేశంలో మండల రెవెన్యూ అధికారి బి. లోకరాజు పాల్గొని తాజా వాతావరణ పరిస్థితుల దృష్ట్యా మొంథా తుఫాను ప్రభావం దృష్టిలో ఉంచుకొని మండలంలో అన్ని విభాగాల అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. తుఫాను ప్రభావాన్ని తగ్గించడానికి, ప్రజల భద్రతను నిర్ధారించడానికి తీసుకోవలసిన ముందస్తు జాగ్రత్తలపై వివరంగా చర్చించడం జరిగింది. ప్రతి శాఖ తమ తమ బాధ్యతల పరిధిలో తగిన చర్యలు తీసుకోవాలని, అవసరమైన సహాయక సిబ్బంది, వనరులు సిద్ధంగా ఉంచాలని ఎంపిడిఓ ఇమ్రాన్, ఎంఆర్ఓ లోకరాజు ఆదేశించారు. ప్రత్యేకంగా విద్యుత్, ఆరోగ్యం, పంచాయతీ రాజ్, గ్రామాభివృద్ధి, పోలీస్, అగ్నిమాపక, వ్యవసాయ శాఖలకు ముందస్తు జాగ్రత్త చర్యలపై దృష్టి సారించాలని సూచించారు. మండల ప్రజలు కూడా తుఫాను సమయంలో జాగ్రత్తగా ఉండాలని, అవసరమైనప్పుడు మాత్రమే బయటకు రావాలని, ప్రభుత్వ సూచనలను పాటించాలని అధికారులు విజ్ఞప్తి చేశారు. సమావేశంలో మండలంలోని అన్ని శాఖల అధికారులు, కార్యదర్శులు, విఆర్వో లు పాల్గొన్నారు.

## ప్రజలు అప్రమత్తంగా ఉండాలి : తహసీల్దార్



**చల్లపల్లి, మేజర్ న్యూస్ :** భారత వాతావరణశాఖ (ఐఎండి) సూచనల ప్రకారం తూర్పు బంగాళాఖాతంలో ఏర్పడిన ఆవర్గ్రోణి క్రమంగా బలపడి తీవ్ర చక్రవాతంగా 28వ తేదీనాటికి మారే అవకాశం ఉండటంతో 26వతేదీ నుంచి 29వ తేదీ వరకు కృష్ణాజిల్లాలో, ముఖ్యంగా తీరప్రాంతాలు, తక్కువ ఎత్తుప్రాంతాల్లో భారీ నుంచి అతిభారీ వర్షాలు కురిసే అవకాశం ఉందనీ, ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని చల్లపల్లి తహసీల్దార్ డి.వనజాక్షి సూచించారు. ప్రజలు సురక్షిత ప్రదేశాల్లో ఉండి అత్యవసర పరిస్థితుల్లో తప్ప ఇళ్ల బయటకు రావద్దనీ, మత్స్యకారులు వేటకు వెళ్లవద్దని తెలిపారు. రెవెన్యూ, పోలీసు, విపత్తు నిర్వహణశాఖలతో సమన్వయం చేసుకుని తహసీల్దార్ కార్యాలయం అత్యవసర బృందాలను సిద్ధంగా ఉంచినట్లు చెప్పారు. చల్లపల్లి తహసీల్దార్ కార్యాలయంలో 24 గంటలు పనిచేసేలా కంట్రోల్ రూమ్ ఏర్పాటుచేసినట్లు వివరించారు. అత్యవసర సహాయం కోసం 9908664610, 99124 24202 నెంబర్లకు సంప్రదించాలని సూచించారు. ప్రజలందరూ జాగ్రత్తగా ఉండి అధికారుల సూచనలు పాటించాల్సిందిగా తహసీల్దార్ ద్రోణవల్లి వనజాక్షి కోరారు.

## నేటి నుంచి విద్యాసంస్థలకు సెలవులు



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** ఈ నెల 27,28, 29, తేదీలలో జిల్లాలో అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున జిల్లాలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థలకు సెలవు దినాలుగా ప్రకటిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ ఒక ప్రకటనలో తెలిపారు. మొంథా తుఫాన్ కారణంగా ఎలాంటి ప్రాణ నష్టం జరగకుండా నివారించే ఉద్దేశంతో జిల్లాలోని అన్ని రకాల ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు గురుకుల పాఠశాలలు, కళాశాలలు ఇతర విద్యాసంస్థలు అన్నింటికి 3 రోజులపాటు సెలవు దినాలుగా ప్రకటించినట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. జిల్లాలోని సాంఘిక సంక్షేమ, ఎస్టీ, బీసీ, మైనారిటీ సంక్షేమ వసతి గృహాలలోని విద్యార్థులందరూ ఈనెల 26వ తేదీ ఆదివారం సాయంత్రంలోగా వారి వారి ఇండ్లకు వెళ్లే విధంగా పర్యవేక్షించాలన్నారు. ఈ విషయమై క్షేత్రస్థాయిలో సజావుగా అమలయ్యే విధంగా జిల్లా విద్యాధికారి, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ సంక్షేమ శాఖ అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ సూచించారు.

విలేకరులు కావలెను

నేటి దినపత్రిక సూర్య నందు నందిగామ టౌన్, నందిగామ రూరల్, కంచికచర్ల, వీరులపాడు, చందర్లపాడు మండలాల్లో పని చేయుటకు విలేకరులు కావలెను.

ఇట్లు ఎన్.వెంకట్, ఎన్టీఆర్ - కృష్ణా బ్యూరో
ఫోన్ : 9642 980 999